# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 06 జనవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 249 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:07 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృథా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్..?

**ఫార్ములా ఈ-రేస్ కేసులో ఏసీబీ పిలుపు..**

**ఏడున విచారణకు ఈడీ నోటీసులు**

ఫార్ములా ఈ-రేస్ కేసులో నేడు మరో కీలక పరిణామం చోటు చేసుకోబోతుంది. ఏసీబీ నోటీసుల విషయంలో కేటీఆర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఉత్కంఠగా

మిగతా1 2లో..

## కౌలు రైతుల ఊసేది?

- కాంగ్రెస్ పాలనలో అన్నీ కోతలు, ఎగవేతలే
- మాయ మాటలు చెప్పి రైతులకు మోసం
- బీజేపీ ఎంపీ డాక్టర్ కె లక్ష్మణ్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్నీ కోతలు, ఎగవేతలేనంటూ బీజేపీ ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ధ్వజమెత్తారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామంటూ,

మిగతా 2లో..

# ఆర్థిక సాయం కాదు.. ప్రోత్సాహం

ఎక్కువ మంది రాణించాలనే ఆలోచనతో ప్రోత్సాహం

సివిల్స్ అభ్యర్థులకు చెక్కుల అందజేతలో సీఎం రేవంత్

ప్రతిభ గల అభ్యర్థులకు వెలుగులు నింపే ప్రయత్నం

సివిల్స్‌లో సత్తా చాటిన అభ్యర్థులకు ఆర్థిక ప్రోత్సాహం

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కులు అందజేత



సివిల్స్ మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించి.. ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కులను సీఎం రేవంత్ అందించారు. 20 మంది అభ్యర్థులకు ఒక్కొకరికి లక్ష రూపాయల చెక్కును ఇచ్చారు. సింగరేణి సంస్థ నుంచి ఈ ఆర్థిక సాయం అందించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ ఆర్థిక సహాయం సివిల్స్ అభ్యర్థులకు ఎంతో ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి అభిప్రాయపడ్డారు. అత్యంత వెనుకబడిన బిహార్ నుంచి సివిల్స్‌కు అత్యధికంగా ఎంపికవుతున్నారు. బిహార్‌లో ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లే ఎక్కువ మంది సివిల్స్‌కు ఎంపికవుతున్నారని సీఎం రేవంత్ అన్నారు. అలాంటి సహకారం అందించాలనే ఆలోచనతోనే సివిల్స్ అభ్యర్థులకు ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. ఇది ఆర్థిక సాయం కాదు. అభ్యర్థులకు అందిస్తున్న ప్రోత్సాహంగా భావించాలన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులు ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా రాష్ట్రానికి సేవ చేయాలన్నారు. గ్రూప్ 1 సహా అనేక ఉద్యోగాల భర్తీ చేస్తుంటే.. నిరుద్యోగులను రెచ్చగొట్టి కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55వేల 143 ఉద్యోగాలు ఇచ్చాం. గతంలో ఎన్నడూ లేని విధంగా 563 గ్రూప్ 1 ఉద్యోగ

మిగతా 2లో..



# ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం

30000 ఎకరాలలో ఫ్యూచర్ సిటీ

తెలంగాణలో మరో నాలుగు ఎయిర్ పోర్ట్ లు అవసరం

హైదరాబాద్ ఆర్థికంగా బలోపేతానికి ఐటీ ప్రధాన పాత్ర

- తెలుగు సినిమా రంగానికి నేడు అత్యధిక ప్రజాదరణ
- ఏపీ, తెలంగాణ మధ్య పోటీ అవసరం లేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలో పాల్గొన్న సీఎం

హైదరాబాద్ లోని హైటెక్స్ లో ఆదివారం సాయంత్రం జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మహాసభలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డిని మహాసభ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అలాగే వేదిక మీద గల ప్రముఖ నటుడు సాయికుమార్ ను రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సీఎం చంద్రబాబు నాయుడు నాడు ఐటీ రంగాన్ని హైదరాబాద్ కు తీసుకువచ్చా రన్నారు. హైదరాబాద్ నగరం ఆర్థికంగా బలోపేతం కావడంలో ఐటీ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. అలాగే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సైతం ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. మొదటి స్థానంలో హిందీ ఉంటే, రెండవ స్థానంలో తెలుగు భాష దేశంలో గుర్తింపు పొందిందన్నారు. దేశంలో తెలుగు భాష మాట్లాడే వారి సంఖ్యలో తెలుగు రెండవ స్థానంలో ఉందని సీఎం అన్నారు. మన తెలుగు భాష ప్రాముఖ్యతను

మిగతా 2లో..

# మళ్లీ యాక్షన్‌లోకి హైడ్రా..

అయ్యప్ప సొసైటీలో కూల్చివేతలు



హైడ్రా మళ్లీ యాక్షన్‌లోకి దిగింది. మదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ కట్టడాలపై విరుచుకుపడింది. 100 ఫీట్ రోడ్‌కి ఆనుకుని అక్రమంగా నిర్మిస్తున్న 5 అంతస్తుల భవనాన్ని హైడ్రా అధికారులు కూల్చివేశారు. అయ్యప్ప సొసైటీలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయంటూ స్థానికుల నుంచి హైడ్రాకు పెద్ద ఎత్తున ఫిర్యాదులందాయి. 684 గజాల్లో అక్రమంగా సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తోపాటు 5 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

మిగతా 2లో..

## బలవంతపు ఆక్రమణలతో చట్టబద్ధత లభించదు

లద్దాఖ్‌లో కౌంటీల నిర్మాణంపై భారత్ సీరియస్

చైనా టిబెట్‌లోని హెూటాన్ ప్రిఫెక్చర్‌లో నూతనంగా రెండు కౌంటీలను ఏర్పాటు చేయడంపై భారత్ తీవ్ర నిరసన తెలిపింది. అక్రమంగా, బలవంతంగా భారత్ భూభాగాన్ని ఆక్రమించుకోవడాన్ని సహించబోమని తేల్చిచెప్పింది. రెండు కౌంటీలలోని కొంత భూభాగం లద్దాఖ్‌లో భాగం కావడం వల్ల దౌత్య మార్గాల ద్వారా

మిగతా 2లో..

# మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా?

బిసి నినాదంతో బిఆర్ఎస్ యత్నం

స్థానిక ఎన్నికలు లక్ష్యంగా రాజకీయం

**బిఆర్ఎస్ బిసి నినాదం ఎత్తుకుంది. కవిత సవాళ్లు విసురుతోంది. ఇవి నిజమూనా. .అయితే.. రాజకీయాల నుంచి తప్పకుంటానంటూ కవిత సవాళ్లు చేస్తోంది. దీంతో ఆమెపై కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. పదేళ్లు బిసిలను దూరం పెట్టిన ఘనులని ఎదురుదాడితో కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే.. బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. అందుకే బిసి నినాదాన్ని ఎత్తుకుంది.**




హైదరాబాద్: పార్టీలో ఉండేవారు జరు కోకుండా ఉండాలన్న కసరత్తు చేస్తున్నారు. ఎదురుదాడితో పాటు, రైతు భరోసా, బిసి నినాదంతో ముందుకు సాగుతున్నారు. అయితే కెసిఆర్ మారోమారు రంగంలోకి దిగాలని కేడర్ కోరుకుంటోంది. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నా..ఆయన పెద్దగా కదిలి రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని

మిగతా 2లో..

## నేటినుండి మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి..

**నేడు నెహ్రూ జూపార్కు, ఆరాంఘర్ ఫ్లైఓవర్ ప్రారంభం**

గ్రేటర్ హైదరాబాద్‌లో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు నిర్మించిన మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. నెహ్రూ జూపార్కు నుండి ఆరాంఘర్ వరకు చేపట్టిన ఆరు లేన్ల అతిపెద్ద ఫ్లైఓవర్ గా అందుబాటులోకి రానున్నది. ఈ ఫ్లై ఓవర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సాయంత్రం 4 గంటలకు ప్రారంభించనున్నారు. ఎస్.ఆర్.డి.పి ద్వారా గ్రేటర్ హైదరాబాద్‌లో చేపట్టిన ఫ్లైఓవర్లు ఇది కూడా ఒకటి కావడం విశేషం. హైదరాబాద్ నగరంలో

మిగతా 3లో..



# చలిభయం.

వణికిపోతున్న జనం

రికార్డు స్థాయిలో పడిపోయిన ఉష్ణోగ్రతలు

**చలిభయంతో బయటకు వెళ్లాలంటేనే వణికిపోతున్న పరిస్థితి. అదే సమయంలో ఆరోగ్య శాఖ నుంచి కూడా హెచ్చరికలు వస్తున్నాయి. అప్రమత్తంగా లేకపోతే ప్రమాదమే అంటున్నారు వైద్యులు.. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. ఉన్నట్లుండి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. పెరిగిన చలి తీవ్రతతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. అయితే.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉమ్మడి మెదక్ జిల్లాను చలి వణికిస్తోంది..**



సంగారెడ్డి జిల్లా జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉంది.. ఇక రాత్రి పూట ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి.. రాష్ట్రంలో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత కోహిర్ లో 6 డిగ్రీలు నమోదు అయ్యింది. ఈ సీజన్లో జిల్లాలో ఇదే అత్యల్ప ఉష్ణోగ్రత.. సంగారెడ్డి జిల్లాలోని 22 ప్రాంతాల్లో 10 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. మెదక్ జిల్లాలో ఆరు చోట్ల 10 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. తెలంగాణలో చలితీవ్రత మరో 3 రోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది.. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల

మిగతా 2లో..

# సంపాదకీయం

## కొత్త సంవత్సరంలో ప్రజల కోసం పనిచేయాలి !

కొత్త సంవత్సరంలో అధికార విపక్షాలు పరస్పర విమర్శలు మాని ఇక ప్రజల కోసం పనిచేయాలి. ప్రజలు లక్ష్యంగా సమస్యలపై పోరాడాలి. నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. లేకుంటే ప్రజల్లో ఇరు పక్షాల పట్ల ఏహ్యాభావం ఏర్పడగలదు. ఇకపోతే రాజకీయంగా 2024 సంవత్సరం కాంగ్రెస్‌కు కలసి రాగా..ప్రధాని మోడీకి మాత్రం హెచ్చరిక చేసింది. రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలిచిన బిజెపి..మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బాగా దెబ్బతిని మెజార్టీకి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదో హెచ్చరికగా గుర్తించాల్సిన మోడీ..అలా చేయడం లేదు. పాలనలో మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్టీకి కొద్దో గొప్పో కలిసొచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకొంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఇక కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆమె సైతంపార్లమెంట్ సభ్యురాలిగా తొలిసారిగా లోక్ సభలో అడుగు పెట్టారు. ఇది ఓ రకంగా సోనియా కుటుంబానికి కలిసి వచ్చిన అంశంగా చెప్పుకోవాలి. వారికి పార్టీలో ఇక తిరుగులేదన్న విధంగా పరిస్థితి మారింది. అన్నా చెల్లెళ్లు లోక్‌సభలో, తల్లి సోనియా రాజ్యసభలో ఉన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సారథ్యంలో మోదీ పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుసగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. అంటే 2019లో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఆ హోదాను దక్కించుకోవడమే కాకుండా.. ప్రియాంక సైతం ఎంపీగా గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ.. తమ కుటుంబానికి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథితోపాటు కేరళలోని వయనాడ్ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో నిలిచారు. దీంతో ఈ నియోజకవర్గం ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. వయనాడ్ నుంచి రాహుల్ గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల పోలింగ్ మొత్తం 7 దశల్లో జరిగింది. దీంతో వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. తొలి దశలోనే ఈ నియోజకవర్గం పోలింగ్ జరిగింది. అనంతరం రాయబరేలి నుంచి సైతం పోటీ చేయాలని ఆయనపై పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చింది. దీంతో ఆయన ఆ స్థానం నుంచి బరిలో దిగారు. ఇక ఎన్నికల ఫలితాల్లో ఆయన రెండు స్థానాల నుంచి విజయకేతనం ఎగుర వేశారు. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని ఆయన వదులుకోవాల్సి వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులు కోవాగా, ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అలా ఆమె సైతం లోక్ సభలో అడుగు పెట్టారు. అదీకాక.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనే ప్రియాంక గాంధీ ఇలా లోక్ సభలో అడుగు పెట్టేందుకు వయనాడ్ వేదికగా మారింది. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మరో గొంతుక ప్రియాంక రూపంలో తోడు అయినట్లు అయింది. మొన్నటి శీతాకాల సమావేశాల్లో ఆమె గట్టిగానే నిలబడ్డారు. తన సత్తా చాటారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి కాంగ్రెస్ తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. ఎన్నికల సమగ్రతకు సంబంధించి చాలా అంశాలున్నాయి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం తీరుపై సుప్రీంలో కేసు కూడా దాఖలు చేసింది. ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు కొనసాగిందన్న వాదనతో కాంగ్రెస్ గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన డానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని అన్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. మహారాష్ట్రలో ఇవిఎంల ట్యాంపరింగ్‌పై సుప్రియా కూడా విభేదించారు. ఇలా జరిగివుంటే అందరం ఓడిపోయేవారమన్న భావనను వ్యక్త పరిచారు. అంతెందుకు ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి కేంద్రంలో భారీ మెజార్టీతో గెలిచేవారు. రాయబరేలీ, అమేథీ, వయనాడ్‌లలో కూడా బిజెపి గెలిచివుండేది. కాబట్టి ఈ విషయాల జోలికి ఇక పోకపోవడమే మంచిది. ఇవిఎంల గురించి గతంలో ఎన్నికల సంఘం పలుమార్లు వివరణ ఇచ్చింది. కాంగ్రెస్ ఈ విషయంలో అతిగా మాట్లాడడం మానుకోవాలి. ఎందుకంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే కాంగ్రెస్ ఈ స్థాయికి వచ్చేది కాదు. అలాగే మోడీ కూడా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే వారు. ఇకపోతే మోడీ కూడా ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలి. క్షుద్ర రాజకీయాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ కూడా ప్రజల సమస్యలు ఎజెండాగా నిర్మాణాత్మక విపక్ష పాత్రను పోషించాలి.

# ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

ప్రపంచానికి చాటిచెప్పేగా మహాసభను నిర్వహించడం ఆనందించదగ్గ విషయమన్నారు. తెలుగు సినిమా రంగం నేడు అత్యధిక ప్రజాదరణ




పొందుతూ దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందడం మనకు గర్వకారణమన్నారు. మాతృభాషలో మనం మాట్లాడడం ద్వార, తెలుగు భాష ఔన్నత్యాన్ని మరింతగా పెంచినట్లుగా ఉంటుందని సీఎం అన్నారు. మహారాష్ట్రలో ఎందరో తెలుగువారు స్థిరపడిపోయారని, అక్కడి ఎన్నికల ప్రచారం కోసం తాను వెళ్లడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా మార్చేందుకు అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అంతేకాకుండా తెలంగాణ వ్యాప్తంగా మరో నాలుగు ఎయిర్ పోర్ట్ లు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే హైదరాబాద్ నగరంలో ఫ్యూచర్ సిటీని 30000 ఎకరాలలో నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు, మహాసభలో సీఎం అన్నారు. తెలుగు వారందరూ ఎక్కడున్నా, ప్రపంచంతో పోటీ పడడం అలవాటుగా అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే తెలుగువారి ఖ్యాతి చాటి చెప్పినట్లవుతుందన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి ఉత్తర్వులను తెలుగులో అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మాతృభాష ప్రాముఖ్యతపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సులు సైతం ఏర్పాటు చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం దివంగత ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రపంచ తెలుగు సమాఖ్య ప్రారంభమైందని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశంలోనే హిందీ తరువాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగని గుర్తుచేశారు. జాతీయ రాజకీయాల్లో ఎంతోమంది తెలుగువారు క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. తెలుగువారైన నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్, జీ వెంకటస్వామి, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు లాంటి వారు ఆనాడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర వహించారని కొనియాడారు. చంద్రబాబు, వైఎస్సార్ కొంత మేర ప్రభావం చూపినా.. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిందన్నారు.

## రైతు భరోసా మొత్తాన్ని 12 వేలకు పెంచాం

**కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నాం**
**ఈ నెల 26 నుంచి రైతు భరోసా అందిస్తాం**
**మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు**

రైతు భరోసా పథకానికి మంగళం పాడారంటూ విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్న వేళ, మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 26 నుంచి రాష్ట్రంలో రైతు భరోసా



అందిస్తున్నామని ప్రకటించారు. అంతేకాకుండా, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులున్నా రైతు భరోసా నగదును పెంచామని పొన్నం వివరించారు. ఇక, గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ జరగలేదని, జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరుగుతోందని, ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని మంత్రి పొన్నం చెప్పారు.

# ఆర్థిక సాయం కాదు.. ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి..

నియామకాలు చేపట్టామన్నారు. ఇన్ని ఉద్యోగాలు ఇస్తుంటే తట్టుకోలేక.. ప్రతిపక్షాలు అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని సీఎం రేవంత్ ఆరోపించారు. గ్రూప్ 1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం. మార్చి 31 లోపు ఈ నియామకాలు పూర్తి చేస్తామన్నారు సీఎం రేవంత్.గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేసుకుంటూ వస్తోందన్నారు. సివిల్స్‌లో మన రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలనే ఆలోచనతో ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు.

ఏదైనా సాధించాలనే తపన, కష్టంతో కూడిన కమిట్మెంట్ ఉంటేనే విజయం వరిస్తుందని ఈ సందర్భంగా అభ్యర్థులకు సూచించారు. ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతీ ఒక్కరూ సివిల్స్‌లో సెలెక్ట్ కావాలని ఆకాంక్షించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటి ఏడాదిలో 55,143 ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. ఈ విషయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. 14 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్ష నిర్వహించలేదని, అన్ని అడ్డంకులను అధిగమించి 563 గ్రూప్-1 ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించామన్నారు. మార్చి 31 లోగా ఆయా ఉద్యోగాల నియామకాలను పూర్తి చేయబోతున్నట్లు వివరించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసమే తెలంగాణ సాధించుకున్నామని, పదేళ్లలో ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో నిరుద్యోగులు నష్టపోయారన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. సివిల్స్ ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి ఆర్థిక సాయం అందించడం గర్వకారణమన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఇంటర్వ్యూ సమయంలో వారికి ఢిల్లీలో వసతి కల్పిస్తామని చెప్పుకొచ్చారు.

# మళ్లీ యాక్షన్‌లోకి హైడ్రా..

మొదటిపేజీ తరువాయి..

చుట్టుపక్కల ఉన్న ప్లాట్లకు సంబంధించి ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా ఈ భవన నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణంతో తాము ఇబ్బందులు పడుతున్నామంటూ.. జీహెచ్ఎంసీకి కూడా ఫిర్యాదు చేశారు.దీనిపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు జరుగుతున్నాయని నిర్ధారించారు. పలుమార్లు యజమానిని హెచ్చరించినా వినకపోవడంతో.. కూల్చివేతలు చేపట్టారు. మెయిన్ రోడ్ పక్కనే భవనం ఉండటంతో పవర్ సప్లయ్ నిలిపివేశారు. మరోవైపు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. పోలీసుల భద్రత మధ్య కూల్చివేత పనులు చేపట్టారు.



## నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్..?

మొదటిపేజీ తరువాయి..

మారింది. ఇంతకీ ఆయన విచారణకు హాజరవుతారా.. లేదా? హాజరవకపోతే ఏసీబీ ఏం చేయబోతోంది?.. ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ అధికారుల విచారణకు కేటీఆర్ హాజరవుతారా లేదా అనే అంశంపై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ రాబోతోంది. ఈ నెల 6న ఉదయం 10 గంటలకు తమ ఎదుట విచారణకు హాజరు కావాల్సిందిగా కేటీఆర్‌కు రెండు రోజుల క్రితం ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో విచారణకి కేటీఆర్ వస్తారా లేక సమయం కోరుతారా అనే అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ ఆయన విచారణకు రాకుంటే.. విపక్షాలు విమర్శించే అవకాశం ఉంది. కాబట్టి ఖచ్చితంగా విచారానికి హాజరవుతారనే వినికిడి ఎక్కువగా వినిపిస్తుంది. ఒకవేళ ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరైతే ఫార్ములా ఈ రేసులో అసలేం జరిగిందనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఆయన సమాధానాల ఆధారంగానే ఏసీబీ



అధికారులు ముందుకు వెళ్లనున్నారు. ఈ కేసులో క్వాష్ పిటిషన్‌పై తుది తీర్పు వెల్లడించే వరకు కేటీఆర్‌పై చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. కాబట్టి ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరైనా అరెస్టు చేసే పరిస్థితులు ఉండవని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇక ఆరో తేదీన ఏసీబీ విచారణ ముగిసిన తర్వాత.. ఆ మరుసటిరోజే, అంటే ఏడో తేదీన ఈడీ అధికారుల ఎదుట ఆయన హాజరు కావాల్సి ఉంటుంది. మరి ఈ రెండు దర్యాప్తు సంస్థల ముందు ఆయన హాజరవుతారా లేదా అనే సస్పెన్స్ కొనసాగుతోంది. ఏసీబీ ఎదుట హాజరై ఈడీ ముందు హాజరయ్యేందుకు కేటీఆర్ సమయం కోరే అవకాశం కూడా ఉందనే చర్చ జరుగుతోంది. మరోవైపు ఈడీ నోటీసులపై హైకోర్టును ఆశ్రయించాలా వద్దా అనే అంశంపై బీఆర్ఎస్ లీగల్ టీంతో కేటీఆర్ ఇప్పటికే పలుమార్లు చర్చించినట్లు సమాచారం. ఈ ఫార్ములా కేసులో కేటీఆర్‌తో పాటు అరవింద్‌కుమార్, %దీ.నా.చీ% రెడ్డిలకు రెండు దర్యాప్తు సంస్థలు నోటీసులు జారీ చేశాయి. అయితే ఈడీ అధికారుల ముందు హాజరయ్యేందుకు ఇద్దరు కూడా సమయం కోరారు. దీంతో ఈనెల 8, 9 తేదీల్లో తమ ఎదుట హాజరు కావాలని ఏసీబీ నోటీసులు పంపింది. వాళ్ల విచారణ కంటే ముందే కేటీఆర్‌ను అధికారులు విచారణకు పిలిచారు. ఈ నేపథ్యంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయనేది ఆసక్తిగా మారింది.

## కౌలు రైతుల ఊసేది?

మొదటిపేజీ తరువాయి..

అందులో కోత పెట్టారని ఆరోపించారు. మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలేనని, రైతు



భరోసాలో కౌలు రైతుల ఊసేలేదని లక్ష్మణ్ విమర్శించారు. రైతుల డేటా మొత్తం అందుబాటులో ఉన్నప్పుడు, మళ్లీ సర్వేలు ఎందుకని కాంగ్రెస్ సర్కారును నిలదీశారు. కాంగ్రెస్ అంటేనే మోసానికి నిర్వచనం అని మరోసారి నిరూపితమైందని అన్నారు.

# మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా?

మొదటిపేజీ తరువాయి..

మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేటిఆర్ పట్టుదలగా ఉన్నారు. జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే అడపాదడపా జనంలోకి వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో




పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. క్యాడర్ సహకారం లేకపోవడంతో నేతలు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్న అంచనాలు తలకిందులు అయ్యాయి. దీంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పోగొట్టే ప్రయత్నంలో కేటిఆర్ పలు మీటింగ్‌లు పెట్టినా పెద్దగా ఫలితం రావడం లేదు. ఈ క్రమంలోనే స్థానిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందరగోళ రాజకీయాలు ఉంటాయని ఛోటామోటా నేతలు కార్యకర్తలకు సర్దిచెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేసారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు కార్యకర్తలను కాపాడుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ-బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా రిజిస్టర్ అయినా దాని ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు- మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ- బీఆర్ఎస్ కు వర్తిస్తుంది. అదే రీతిలో శత్రువు-శత్రువు మిత్రువు అన్న నానుడి కూడా ఈ రెండు పార్టీలకు వర్తిస్తుంది. ఎందుకంటే.. జాతీయ స్థాయిలో బీజేపీకి శత్రువు కాంగ్రెస్, రాష్ట్రస్థాయిలో బీఆర్ఎస్ కు శత్రువు కాంగ్రెస్. ఈ సూత్రం ప్రకారం... బీజేపీ- బీఆర్ఎస్ లు రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను గద్దె దింపే ప్రయత్నాలు చేసే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఈ రెండు పార్టీలు చేర్చుకుంటాయా లేక, బీఆర్ఎస్,బీజేపీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ చేర్చుకుని కౌంటర్ ఎటాక్ చేస్తుందా... అన్నది మాత్రం వేచిచూడాల్సిందే.

## బలవంతపు ఆక్రమణలతో చట్టబద్ధత లభించదు

మొదటిపేజీ తరువాయి..

నిరసన తెలిపినట్లు విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. లద్ధాఖ్‌లోని భూభాగాన్ని చైనా అక్రమంగా ఆక్రమించడాన్ని భారత్ ఎన్నడూ అంగీకరించలేదని చెప్పారు."ఈ కౌంటీల నిర్మాణం గురించి చైనా చేసిన ప్రకటన చూశాం. ఆ కౌంటీల్లో కొంత భాగం లద్ధాఖ్ పరిధిలోకి వస్తుంది. ఈ ప్రాంతంలో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించడం ఎన్నడూ అంగీకరించం. ఈ కొత్త కౌంటీల ఏర్పాటు అనేది ఈ ప్రాంతంలో భారత్‌కు దీర్ఘకాలంగా, స్థిరంగా ఉన్న సార్వభౌమాధికారంపై ఎలాంటి ప్రభావం చూపదు. ఇలా చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణలతో చట్టబద్ధత వాటికి లభించదు" అని రణ్‌ధీర్ జైశ్వాల్ ఘాటుగా స్పందించారు.టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై డ్యామ్ నిర్మించాలన్న చైనా నిర్ణయంపై సమీక్షించామని తెలిపారు. ఈ విషయంలో భారత్ ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పిన జైశ్వాల్ దౌత్య మార్గాల ద్వారా భారత్ ఆందోళనలను తెలియజేశామని వెల్లడించారు. బ్రహ్మపుత్ర నదిపై నిర్మిస్తున్న డ్యామ్ వల్ల దిగువనున్న ప్రాంతాలపై ప్రభావం ఉండదని చైనా తన స్పందనను తెలియజేసిందని జైశ్వాల్ తెలిపారు. టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిని యార్లంగ్ జాంగ్బో అంటారు. దీనిపై 13,700 కోట్ల డాలర్ల ఖర్చుతో భారీ డ్యామ్ నిర్మించాలని చైనా నిర్ణయించింది. హిమాలయాలల్లో టిబెట్ ప్రాంతం నుంచి అరుణాచల్‌ప్రదేశ్‌కు వంపు తిరిగే చోట డ్యామ్ నిర్మించాలని అనుకుంటోంది. అయితే ఇది అరుణాచల్‌తో పాటు అసోం రాష్ట్రాలకు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తలెత్తితే చైనా ఈ ఆనకట్ట నుంచి ఒక్కసారిగా భారీగా నీళ్లు విడుదల చేస్తే, కింద భూభాగాలను ముంచేస్తుందని భారత్ ఆందోళనలను వ్యక్తం చేస్తోంది.

# ముక్కోటికి ఉత్తర ద్వార దర్శనం పవిత్రం

## ( ఆధ్యాత్మికం )

ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి జనవరి 10న వచ్చింది. ఆరోజున దాదాపు ప్రతి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తారు. అంతే కాదు దగ్గరలో పుణ్య నదులు ఉంటే వాటిలో స్నానమాచరిస్తారు. అలా చేస్తే కోటి పుణ్యాల ఫలం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయి. సూర్య భగవానుడు ఉత్తరాయణ పుణ్య కాలానికి ముందు వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారని పండితులు చెబుతున్నారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిన తరువాత మకర సంక్రమణం మధ్యలో ముక్కోటి ఏకాదశి వస్తుంది. దీనినే వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు. ఆ రోజున అంటే జనవరి 10 వ తేదీన వైష్ణవ సంబంధ ఆలయాల్లో తెల్లవారుజామునే ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుంటారు. ముక్కోటి ఏకాదశి రోజున న వేకువజామునే లేచి, తలారా స్నానం చేసి.. ఉత్తర ద్వారం గుండా వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం సాంప్రదాయంగా వస్తోంది. హిందువులు ఆధ్యాత్మికమైన విషయాల్లో చాలా శ్రద్ధ చూపుతారు. పండుగలకు.. విశేషమైన రోజులలో ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తారు. ఇక ఏకాదశి రోజుల్లో విష్ణు సంబంధమైన ఆలయాలను సందర్శిస్తారు. ఇక ముక్కోటి ఏకాదశి అంటే వేరే చెప్పనక్కరలేదు. పురాణాల ప్రకారం మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తుల కోర్కెలను తీరుస్తారు. అందుకే ఈ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏరాదశులతో సమానమని పండితులు చెబుతారు. క్షీర సముద్రాన్ని మథించేటప్పుడు .. ఈ రోజునే హాలాహలం.. అమృతం పుట్టాయ ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా తెలుస్తుంది. పరమేశ్వరుడు.. హాలాహలం మింగి కంఠం దగ్గర ఉంచుకోగా... అమృతాన్ని దేవతలు అందరూ పంచుకున్నారు. అప్పటి నుంచి పరమేశ్వరుడి నీలకంఠేశ్వరుడు అని కూడా పిలవడం మొదలు పెట్టారు. విష్ణు పురాణం .. ప్రకారం.. మహా విష్ణువు ఆ రోజున వైకుంఠ ద్వారాలను తెరిచాడని పండితులు చెబుతున్నారు. ఇద్దరు రాక్షసులు.. మహా విష్ణువును దర్శించుకొనేందుకు ఎంతో కాలంగా ఆ ద్వారాల దగ్గర వేచి యున్నారట. ఆ రాక్షసులు పూర్వ జన్మలో చేసిన పాపాల వలన రాక్షసులుగా జన్మించారు. ఆ రాక్షసులు తమ పాపాలను నివృత్తి చేసి.. వైకుంఠ ప్రవేశం కల్పించాలని విష్ణుమూర్తిని కోరారు. అప్పుడు పుష్యమాసం ఏకాదశి రోజున వైకుంఠ ద్వారం తెరిచి.. వారికి ముక్తిని ప్రసాదించాడట. అందుకే ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు.

## నెట్‌వర్క్‌లో సాధారణ బీమా ఉత్పత్తులను అందించడమే లక్ష్యం

- వక్రంగీ, ఫ్యూచర్ జెనరాలి కంపెనీల మధ్య కుదిరిన భాగస్వామ్యం
- వక్రంగీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వేదాంత్ నంద్వానా

సోమాజిగూడ, జనవరి5(ప్రజాజ్యోతి)

వక్రంగీ లిమిటెడ్ , ఫ్యూచర్ జెనరలీ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (ఫ్యూచర్ జెనరాలి)తో వ్యూహాత్మక కార్పొరేట్ ఏజెన్సీ భాగస్వామ్య ఒప్పందం కుదిరిందని ప్రకటించడం గర్వంగా ఉందని వక్రంగీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వేదాంత్ నంద్వానా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ భాగస్వామ్యం దేశవ్యాప్తంగా వక్రంగీ కేంద్ర నెట్‌వర్క్ ద్వారా సమగ్ర సాధారణ బీమా ఉత్పత్తులకు సులభంగా యాక్సెస్ అందించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఆరోగ్యం, మోటార్, ప్రయాణం, ఇల్లు, వ్యక్తిగత ప్రమాద బీమాతో సహా అనేక రకాల సాధారణ బీమా ఉత్పత్తులను అందించడానికి ఈ సహకారం సేవలందించని ప్రాంతాలలో ఉన్న వక్రంగీ కేంద్రాలను అనుమతిస్తుందని తెలిపారు. ఈ భాగస్వామ్యాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా, బీమా పరిష్కారాల సౌలభ్యాన్ని స్థోమతని మెరుగుపరచడం, ఆర్థిక భద్రతతో వినియోగదారులను బలోపేతం చేయడం మా లక్ష్యం అన్నారు. అవసరమైన సేవల పోర్ట్‌ఫోలియోను విస్తరించేందుకు ఫ్యూచర్ జెనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కావడం మాకు ఆనందంగా ఉందన్నారు.

## ఆర్థిక అభివృద్ధి విధానాలు మారాలి

### ఎన్‌డిఏ నేతలు కూడా చర్చించాలి
### తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల్లో సగటు ప్రజలు
### ఆదానీ వ్యవహారంపై నోరుమెదపని మోడీ

న్యూఢిల్లీ: కొత్త ఏడాదిలో మరింత జోష్‌తో పనిచేస్తామని ప్రధాని ప్రకటించారు. సమిష్టిగా ముందుకు సాగుతున్నామని అంటున్నారు. అయితే ఎన్‌డిఎ పక్షాల దయాదాక్షిణ్యాల మీద మోడీ ప్రభుత్వం నడుస్తోంది. అవత కాంగ్రెస్ పార్టీ కూడా అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఎప్పుడు ఏమైనా జరగవచ్చు. మోడీ తన నిరంకుశ భావజాలం నుంచి బయటపడితేనే ఎన్‌డిఎ పక్షాలకు అనుకూలంగా ఉండగలరు. వివిధ రాష్ట్రాల్లో సమస్యలు, వాటి పనులు నెరవేర్చాల్సి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ తిరులేని నేతగా పాలన సాగించారు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. ఆదానీ, అంబానీల సేవలె మునిగిపోయారనన్న విమర్శలు బలపడుతున్నాయి. తాజాగా ఆదానీ, సెబీ వ్యవహారంపై దుమారం రేగుతోంది. జెపిసి విచారణకు విపక్షాలు డిమాండ చేస్తున్నాయి. అయితే ఈ వ్యవహారాన్ని పెద్దగా



పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నా మంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉంది. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు.. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారుద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది.

# ఏఎన్ సి భవనాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

### పోస్ట్ నేటల్ వార్డులో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏసి లు
### గైనిక్, జనరల్ సర్జన్, స్టాఫ్ నర్సుల కొరతను భర్తీ చేస్తాం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
### ఆంటినేటల్ పరీక్షల తాత్కాలిక భవన పనుల నిర్మాణానికి పూజ

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

గర్భిని స్త్రీల గర్భస్థ శిశు పరీక్షలకు సంబంధించి నూతనంగా నిర్మిస్తున్న తాత్కాలిక ఏ ఎన్ సి భవనాన్ని అనువుగా ఉండేందుకుగాను తాత్కాలికంగా ఈ కేంద్రం నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టాలని, అంతేకాక సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు, ఇతర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఈ వార్డు ఉపయోగపడుతుందని చెప్పారు. ఇందులో భాగంగా యాజమాన్యానికి తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మంచి సేవలను అందించిన బెస్ట్ డాక్టర్ కు ప్రతినెల 15000 రూపాయల పారితోషకం ఇచ్చే






సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆంటినేటల్ పరీక్షల తాత్కాలిక భవన పనుల నిర్మాణానికి పూజ చేశారు. గర్భస్థ పరీక్షల నిమిత్తం ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు, అంతేకాక ప్రసవానికి ముందు ఆసుపత్రిలో చేరే వారు, వారి సహాయకులకు సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు.అనంతరం మంత్రి ఆసుపత్రిలోని పలు వార్డులను,విభాగాలను పరిశీలించారు.
పోస్ట్ నేటల్ వార్డు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే పోస్ట్ నేటల్ వార్డులో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏసి లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసవం తర్వాత తల్లి, బిడ్డల అవసరమైన సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేసే పలువురు డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఇతర ప్రాంతాలలో డిప్రెషన్ పై పని చేస్తున్నారని తెలుసుకున్న మంత్రి ఆస్పత్రి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిలోనే పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గైనిక్, జనరల్ సర్జన్, స్టాఫ్ నర్సుల కొరతను తీరుస్తామని ఆయన ఆసుపత్రి విధంగా ఇది వరకే ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. అనంతరం మంత్రి స్థానిక ఐటిఐ లో నిర్మాణంలో ఉన్న ఏటీసీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిజిహెచ్ ఇన్చార్జి సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్, డాక్టర్ వందన,డాక్టర్ స్వరూపా రాణి, తదితరులు ఉన్నారు.

## సీసా స్పేసెస్‌తో కుదిరిన సానియా మీర్జా భాగస్వామ్యం

- చిన్నారుల ఆరోగ్యం, ఫిట్నెస్‌పై సీసా ప్రత్యేక దృష్టి
- ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సానియా మీర్జా

జూబ్లీహిల్స్, జనవరి5(ప్రజాజ్యోతి) :

ఇప్పుడు పిల్లలంతా కంప్యూటర్లకు, ఐపాడ్‌కు అతుక్కుపోతున్నారని, భోజనం చేసే సమయంలో ఐపాడ్ చేతిలో లేకుంటే వారికి ముద్ద దిగడం లేదని, ఒక తల్లిగా నేను కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నా అని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సానియా మీర్జా పేర్కొన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ సీసా స్పేసెస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సానియా మీర్జా మాట్లాడుతూ.. పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం, మంచి ఆరోగ్యం, ప్రశాంతమైన వాతావరణంలో చదువు అనేది ఎంతో ముఖ్యమని, శ్రీజ కొణిదెల, స్వాతి గునుపాటి ఏర్పాటుచేసిన సీ సా స్పేసెస్‌లో భాగస్వామురాలిగా చిన్నారులకు ఒక సరైన దిశా నిర్ధేశం చూపే అద్భుతమైన ప్రాంతం ఇది అని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సానియా మీర్జా అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 10లో ఏడాది కిందట సినీనటుడు చిరంజీవి కుమార్తె శ్రీజ కొణిదెల, సహ భాగస్వామి స్వాతి గునుపాటి ఆధ్వర్యంలో సీ సా స్పేసెస్ పేరుతో ప్రత్యేక కేంద్రాన్ని ప్రారంభించారు. ఏడాది నుంచి 12 ఏళ్ల చిన్నారుల వరకు వారి ఆరోగ్యం, చదువు, నడవడికలపై దృష్టి పెట్టేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఇందులో భాగంగా ఈ ఏడాది నుంచి ఇక్కడికి వచ్చే చిన్నారులకు పిట్నెస్, ఆరోగ్యం విషయంలో తాను సీ సాతో భాగస్వామురాలినై పిల్లలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు సానియా మీర్జా తెలిపారు. ఒక ఆటలే కాకుండా ఆరోగ్యానికి కుటుంబ సభ్యులతో కలసి వచ్చి ఇక్కడ ఉండేలా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు. హైదరాబాద్ ఒక టాడ్లర్ సిటీగా మారనుందని అన్నారు. 2025లో తాను తీసుకొన్న నిర్ణయాలలో ఇది ఒకటని, కొత్తగా మార్పులు లేవని ప్రతి ఒక్కరూ ఆనందంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం స్వాతి గునుపాటి సీ సా ఫౌండర్ మాట్లాడుతూ.. పెరెంట్స్ కోసం కెఫే ఏర్పాటుచేశాం. ఇక్కడ ఏడాది వయసున్న పిల్లల నుంచి టీనేజర్ల వరకు ఇక్కడ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. శ్రీజ కొణిదెల కో-ఫౌండర్ మాట్లాడుతూ.. సానియా మీర్జా పిల్లలను తన క్రీడల ద్వారా మరింత ప్రభావితం చేయనుందన్నారు. ఈ కేంద్రాన్ని ఒక వ్యాపారంలా కాకుండా చిన్నారులకు ఉపయోగపడేలా ఇక్కడ తీర్చిదిద్దామన్నారు.



తల్లిదండ్రులు పిల్లలకు రోల్‌మాడల్ అని, పిల్లలను తీసుకొని ఇక్కడికి వస్తే, పిల్లలు వచ్చి చాలా ఎంజాయ్ చేస్తున్నారన్నారు. తల్లిదండ్రులు ఇక్కడ తమ పని తాము చేసుకొనేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. త్వరలోనే దీనిని హైదరాబాద్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో విస్తరిస్తామన్నారు.

## ప్రజలను కార్మికులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### ప్రజలు రైతులు కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ నిజాయితీ రాజకీయాలు చేస్తున్న సిపిఎం
### సిపిఎం నాలుగో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )

దేశంలో రాష్ట్రంలో పాలక పార్టీలు పూర్తిగా ప్రజలు కార్మికులు, రైతులు వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టించుకోకుండా పెద్ద ఎత్తున ఇబ్బందుల గురి చేస్తున్నాయని పెట్టుబడి దారులు




కార్పొరేట్ల ప్రయోజనాలకే పని చేస్తున్నాయి తప్ప ప్రజలు కార్మికుల సమస్యలపై పనిచేయటం లేదని ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే మార్గమని ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం దేశవ్యాప్తంగా పోరాడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. నిన్న సాయంత్రం జహీరాబాద్ శ్రామిక్ భవన్లో ఏర్పాటు చేసిన ప్రస్తుత రాజకీయ పరిస్థితులు సిపిఎం పాత్ర అంశం పై సెమినార్ లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజలు కార్మికులు, రైతులు, వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కేవలం సిపిఎం మాత్రమే శక్తి వంచన లేకుండా పోరాడుతుందని, కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్నపార్టీలు, పాలక పార్టీలు పూర్తిగా ప్రజా సమస్యలను విస్మరించాయని పెట్టబడుదారులు కార్పొరేట్లు ఇచ్చే నిధులకు దాసోహమై వారికి అనుకూలం గా నిర్ణయాలు చేస్తున్నాయని అన్నారు. కోట్లాదిమంది కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్లను, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలని, రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాల యాపన చేస్తుందని, ప్రజా సమస్యల పై చర్చించాల్సిన పార్టీలు కేవలం రాజకీయా లను మాత్రమే చేస్తున్నాయని అన్నారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ సిపిఎం మాత్రమే ప్రజలు, కార్మికులు, వివిధ వర్గాల ప్రజల సమస్యలపై నికరంగా పోరాడుతుందని భవిష్యత్తు లోనూ పోరాడుతుందని అన్నారు. కార్పొరేట్స్, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పాలక పార్టీలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు. ఈనెల 25నుండి 28వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి బి .రా%శీ%చందర్ కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్, నర్సయ్య, చంద్రన్న, దశరథ్, వీరయ్య గౌడ్, కౌడి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## నేటినుండి మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి..

మొదటిపేజీ తరువాయి..

పివి ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్ తర్వాత రెండో అతి పొడవైన ఫ్లై ఓవర్ గా ఇది నిలుస్తుంది. రూ.736 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 4 కిలోమీటర్ల పై బడిన పొడవు గల 6 లేన్ల ఫ్లై ఓవర్ ను చేపట్టారు. ప్రధాన ఫ్లైఓవర్ పనులు పూర్తి అయ్యినందున సీఎం రేవంత్ రెడ్డి జనవరి 6 సోమవారం ప్రారంభించనున్నారు. ఇంతకు ముందు బైరమల్ గూడ సెకండ్ లెవెల్ ఫ్లైఓవర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఎస్.ఆర్.డి.పి ద్వారా గ్రేటర్ హైదరాబాద్‌లో చేపట్టిన 42 పనులలో ఇప్పటి వరకు 36 పనులు పూర్తయ్యాయి. సికింద్రాబాద్, వరంగల్ ఉమ్మడి జిల్లా, హుజురాబాద్, భువనగిరి, మేడ్చల్, మల్కాజ్ గిరి వాసులకు శంషాబాద్ విమానాశ్రయానికి వరకు అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు సిగ్నల్ ఫ్రీ రవాణాకు వెసులుబాటు ఉంది. ఉప్పల్ నుండి నాగోల్, కామినేని, ఎల్ బి నగర్ జంక్షన్, బైరమల్ గూడ, (ఓవైసీ జంక్షన్) అబ్దుల్ కలాం ఫ్లైఓవర్, చాంద్రాయణ గుట్ట ఫ్లై ఓవర్ ట్రాఫిక్ అంతరాయం లేకుండా వేగంగా నిర్దేశించిన సమయంలో చేరవలసిన గమ్యస్థానానికి చేరుకోవడంతో పాటు తక్కువ ఇంధన వాడకం, కాలుష్య రహితంగా వెళ్లేందుకు వాహనదారులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. రాష్ట్ర



ప్రభుత్వం హైదరాబాద్ ఇమేజ్ ను మరింత పెంచేందుకు ఫ్లై ఓవర్లు దోహదపడే అవకాశముంది.అంతేకాకుండా ఇమ్లిబన్ బస్ స్టేషన్ నుండే ఆర్టీసీ బస్సులతో పాటు ప్రవేటు బస్సులు ఇతర వాహనాలు రోజుకు 1700 నుండి 2000 వరకు రోజు ఇతర ప్రాంతాలకు వెళుతుంటాయి. ఆరాంఘర్ నుండి జూ పార్కు వరకు ట్రాఫిక్ సమస్య లేకుండా నేరుగా వెళ్లేందుకు ఆరు లేన్ల అతి పెద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టారు. హైదరాబాద్ లో పివీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ ఫ్లై ఓవర్ 4 లైన్ల ఫ్లైఓవర్ కాగా ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ఆరు లైన్ల తో 4 కిలోమీటర్ల పైగా పొడవుతో చేపట్టగా ఎస్ ఆర్ డి పి ద్వారా చేపట్టిన అతిపెద్ద ఫ్లై ఓవర్ గా నిలుస్తుంది.ఈ నేపథ్యంలో నెహ్రూ జూ పార్క్ %-% ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ప్రధాన ఫ్లై ఓవర్ ను ప్రారంభించడంతో వాహన దారులకు ఇబ్బందులు తొలగి పోనున్నాయి. ఈ ఫ్లైఓవర్ కు సంబంధించిన మిగతా పనులు ఇరువైపులా ర్యాంపులు, సర్వీస్ రోడ్డు వచ్చే మార్చి, 2025 లోపు పూర్తి చేసేందుకు జీహెచ్ఎంసీ అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టిన 42 పనులలో 22 ఫ్లై ఓవర్లు, 5 అండర్ పాస్ లు, 6 ఆర్ ఓ బి లు మరో మూడు వివిధ రకాల పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ప్రజాపాలన %-% ప్రజా ప్రభుత్వంలో హైదరబాద్ ఇమెజ్ ను అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి గావించే నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిహైదరాబాద్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో హైద్రాబాద్ లో వ్యూహాత్మక పథకాలను ఒకే గొడుగు క్రిందికి తెచ్చి సమగ్ర ప్రగతి చేసేందుంకు హెచ్ సిటి ( హైదరాబాద్ సిటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ట్రాన్సురెన్సీ ఇన్నోవేటివ్ ) ద్వారా రూ.7032 కోట్లు రూపాయలతో 38 పనులను చేపట్టేందుకు పరిపాలన అనుమతి ఇచ్చారు.ఈ నిధులతో సుమారు 38 పనులైన ఫ్లై ఓవర్లు, ఉండర్ పాస్‌లు, అర్ ఓ బి లు చేపట్టనున్నారు. ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉన్న కే బి అర్ పార్కు నలు దిక్కుల 4 జంక్షన్ లా వద్ద ట్రాఫిక్ జామ్ లేకుండా నేరుగా వెళ్లేందుకు ప్రతి జంక్షన్ వద్ద ఒక అండర్ పాస్ తో కలిసి ఫ్లై ఓవర్ మొత్తం 4 ఫ్లై ఓవర్ లు. మరో 4 అండర్ పాసులు నిర్మాణాలు పూర్తయితే హైదరాబాద్ రూపు లేఖలు మారి పోయే అవకాశం ఉంటుంది అందుకు ప్రజా ప్రభుత్వంలో పెద్ద పేట్ వేసి సంవత్సరం లోపు పూర్తి చేసేందుకు టెండర్ పక్రియ త్వరలో పూర్తి చేసి పనులను కూడా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

# భూమిలేని నిరుపేదలకు రూ. 12వేల ఆర్థిక చేయుత

- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం చారిత్రాత్మకం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి, జనవరి 05 (ప్రజా జ్యోతి): అన్నదాతల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు రైతులకు అన్ని విధాలుగా లబ్ధిచేకూరుస్తున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైతు భరోసాను రూ 12 వేలకు పెంచిందన్నారు. గత ప్రభుత్వం కేవలం రూ.10 వేలు రైతు బంధు ఇచ్చిందని అంతకంటే ఎక్కువగా రైతు భరోసా పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులందరికీ పెట్టుబడి సాయం చెల్లించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి షరతుల్లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ప్రతీ ఎకరానికి రైతు భరోసా చెల్లింపు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్లు రప్పలు, రోడ్లు రహదారులకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా నిలిపివేయడంతో నిజమైన రైతన్నలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ అనర్హులను గుర్తించి తొలగించే ప్రక్రియను ప్రత్యేక అధికారుల బృందం చేపడుతుందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నాటికి 75 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఈ రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్కరించుకుని అదే రోజు నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందని దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా అదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేయున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ లో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు

జిల్లా కార్యదర్శి:ఎడ్మ శ్రీను యాదవ్

నాగర్ కర్నూల్ జనవరి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి) గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ తెలిపారు.30 సంవత్సరాల నుండి 90 సంవత్సరాల పైబడిన విభాగాలలో 20 మంది క్రీడాకారులు పాల్గొని 8 పతకాలు సాధించారని అన్నారు.

గెలుపొందిన క్రీడాకారుల వివరాలు30 సంవత్సరాల విభాగం లో శివ కుమార్ 5 కిలోమీటర్ల నడకలో బంగారు పతకం, హ్యామర్ త్రో లో రజత పతకం,35 సంవత్సరాల విభాగం లో రాందాస్ 5కిలోమీటర్ల నడక లో రజత పతకం,10 కిలోమీటర్ల పరుగు పందెంలో రజత పతకం,బాలరాజు 5 కిలోమీటర్ల నడకలో కాంస్య పతకం,40 సంవత్సరాల పైబడిన విభాగం లో లక్ష్మణ్ ట్రిపుల్ జంప్ లో రజత పతకం,ఆంజనేయులు జావెలిన్ త్రో లో కాంస్య పతకం,45 సంవత్సరాల పైబడిన విభాగంలో అంబోజు అనీల్ కుమార్ 800 పరుగు పందెంలో బంగారు పతకం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వడ్ల కమలాకర్, జాయింట్ సెక్రెటరీలు పరశురాముడు,సుభాషిణి, రాజన్ గౌడ్,కోశాధికారి బిక్షపతి, లీగల్ అడ్వైసర్ కర్నాటి శ్రీనివాసులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బాదేపల్లి జెడ్పి బాలుర పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు కోఆర్డినేషన్ కమిటీ ఎంపిక

జడ్చర్ల : జనవరి 5 (ప్రజా జ్యోతి) బాదేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాల ఈ సంవత్సరం శతాబ్ది ఉత్సవాలను జరుపుకొనుంది ఇందులో భాగంగానే పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల లో





సమావేశమై శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై పలు అంశాలపై చర్చించారు ఇందులో భాగంగా పాఠశాల శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు పలు కమిటీలు వేయాల్సిన అవశ్యకత ఉందని అందులో భాగంగానే కోఆర్డినేషన్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కమిటీ మార్గ నిర్దేశం లోనే మిగతా కమిటీలను ఏర్పాటు చేసి వీరి సూచనల మేరకు శతాబ్ది ఉత్సవాలు విజయవంతానికై మిగతా కమిటీ పని చేయాల్సి ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు బాదేపల్లి బాలుర జిల్లా పరిషత్ పాఠశాల శతాబ్ది ఉత్సవాల కోఆర్డినేషన్ కమిటీ లో చంద్రకళ జిహెచ్ఎం మంజులాదేవి ఎంఈఓ రఘురాం గౌడ్ కౌన్సిలర్ కృష్ణ రమణ చార్యులు ఈ జగదీశ్వర్ వెంకటేష్ కంచుకోట ఆనంద్ శ్రీహరి కాల్వ రామ్ రెడ్డి శ్రీ దత్తు జి జయ ప్రకాష్ మెడిశెట్టి రామకృష్ణ గోనెగ రాధాకృష్ణ అర్జున్ రెడ్డి వెంకటేష్ పరమటయ్య మౌనిక సంతోష్ చారి లను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. పాఠశాల శతాబ్ది ఉత్సవాలను పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు తెలిపారు.

# వడ్డేమాన్ లో సంపులో పడి రైతు మృతి

నాగర్ కర్నూలు, జనవరి 05ప్రజా జ్యోతి బిజినపల్లి మండవ పరిధి లోని నంది వడ్డేమాన్ గ్రామం లో సంపు గుంతలో పడి యువ రైతు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తిలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుంటి బంగారయ్య(38) రోజువారిగా పొలం దగ్గర ఉన్న సంపులో మోటారు పెట్టేందుకు వెళ్ళగా మోటారు నడవలేదు.దీంతో మోటార్ ను సరి చేసే క్రమంలో ప్రమాద వషాత్తు కాలుజారి సంపులో పడిపోయాడు. బంగారయ్యకు ఈత రాకపోవడంతో మృతి చెందాడని,మృతునికి భార్యతో పాటు ఇద్దరు సంతానం ఉన్నారని గ్రామస్తులు తెలిపారు.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# అలంపూర్ అభివృద్ధి జరిగేనా ?

అలంపూర్, జనవరి 05(ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణం నియోజకవర్గ కేంద్రం. నియోజకవర్గ కేంద్రానికి ఉండవలసిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠం శ్రీ జోగులాంబ దేవి ఆలయం. చారిత్రక, ఆధ్యాత్మిక కేంద్రాలుగా అలంపూర్ ఆలయాలు విరాజిల్లుతున్నాయి. అభివృద్ధి సిసి రోడ్ల పనులు జరగలేదు. 2009 వరదల్లో పట్టణ ప్రజలు చాలా నష్టపోయారు. వరద బాధితులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని పాలకులు హామీ మున్సిపాలిటీ అభివృద్ధికి పది కోట్ల రూపాయలు వచ్చాయని చెప్పుకోవడానికి బాగుంది. ఆచరణలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు.





కార్యాలయాలు, పరిపాలన పరంగా ప్రాధాన్యత, వాటి నియమాలు అలంపూర్ లో కనిపించవు. అభివృద్ధి విషయంలో అలంపూర్ పట్టణం ఒక మండల కేంద్రం కంటే తక్కువ అనే చెప్పవచ్చు. ఈ ప్రాంతం ఎప్పుడు అభివృద్ధి చెందుతుందా అని ప్రజలు ఎదురుచూస్తూనే ఉంటారు. అలంపూర్ అంటే ప్రధానంగా చెప్పుకునేది న్యూ ప్లాట్స్, గాంధీ చౌక్, ఆలయాలు మాత్రమే.అభివృద్ధి చెందిన కాలనీలు, సినిమా థియేటర్లు, పార్కులు, మినీ బాల భవన్, క్రీడా మైదానాలు అంటూ లేవు. విషయంలో పాలించే పాలకులు ఉద్దేశపూర్వకంగానే వివక్ష చూపుతున్నారనే విమర్శలు ఇక్కడి ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఇక్కడ మంజూరైన కార్యాలయాలను ఇతర మండలాలకు మార్చడం, మంజూరు చేయాల్సిన కార్యాలయాలను మంజూరు చేయకపోవడం వంటి చర్యలు విమర్శలకు దారితీస్తున్నాయి. అలంపూర్ లో అభివృద్ధి అందని ద్రాక్షగానే మారిందని చెప్పవచ్చు. అలంపూర్ అభివృద్ధి చెందడం లేదు.. విస్తరించడం లేదు. కొంతవరకు సిసి రోడ్ల నిర్మాణం జరిగినా, మిగిలిన ఇచ్చారు. 15 సంవత్సరాలు గడిచినా ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదు.వరద బాధితుల కోసం కేటాయించిన 43 ఎకరాల్లో పెరిగిన కంపచెట్లను తొలగించడానికి లక్షల రూపాయలు ఖర్చు చేశారని తెలుస్తోంది. ఏ ప్రాంతమైన విస్తరించాలంటే కొత్తగా ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి. ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి, ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయడం వల్ల ఆ ఊరు విస్తరిస్తుంది. అలంపూర్ లో అలా జరగడం లేదని చెప్పవచ్చు. అలంపూర్ సంవత్సరాలుగా అభివృద్ధి పనులు పెండింగ్ లోనే ఉన్నాయి. గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినా పూర్తి చేయలేకపోయింది. మున్సిపాలిటీలో మేనేజర్ పోస్టు ఖాళీగా ఉంది. కమిషనర్ ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియడం లేదు. ప్రభుత్వ పెద్దలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రత్యేక దృష్టి సారించి అలంపూర్ ను అభివృద్ధి వైపు నడిపించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేత

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి, జనవరి 05 (ప్రజా జ్యోతి): వనపర్తి పట్టణం వెంగల్ రావు కాలనీ, సాయి నగర్ కాలనీ పార్క్ లలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి శిరీష విజేత కవిత (అమ్మ పల్లె) ని శాలువతో సన్మానించి ఆరువేల ప్రైజ్ మనీని ఇచ్చారు. అలాగే మిగతా విజేతలకు చాలువతో సన్మానించి ప్రైజ్ మనీని అందజేశారు. ముగ్గుల పోటీలను నిర్వహించిన కోట్ల



ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ముగ్గుల పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొని ముగ్గులను పరిశీలించారు. ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లడుతూ.. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు మొదటగా అడ్వాన్సుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగమే ఫ్రీ బస్సు, ఇందిరా క్యాంటీన్లను కూడా మహిళలకు కేటాయించిందని గుర్తు చేశారు. అలాగే మహిళలను కోటీశ్వరులుగా చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుందని అన్నారు. సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలను అభినందించడం జరిగింది. ముగ్గుల పోటీలో 47 మంది మహిళలు పాల్గొనగా ముగ్గురిని విజేతలుగా ప్రకటించడం జరిగింది. మొదటి రవి శిరీషని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, జిల్లా మత్స్యకార సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, వనపర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, వనపర్తి జిల్లా కి సమస్యల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు లాయర్ బాబా, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, కౌన్సిలర్ పరశురాములు, వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు చరణ్, ఏఐపిసి వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున, సీనియర్ నాయకులు రాగి వేణు, కోళ్ల వెంకటేష్, శరత్, వెంకటేష్, అబ్దుల్లా, శరత్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత

జడ్చర్ల : జనవరి 5 (ప్రజా జ్యోతి) రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వంలో విద్యకు మరియు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు శనివారం జిల్లా కేంద్రంలో ఆయన నివాసంలో పిఆర్టియు తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి నిధులను కేటాయించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించామని అదేవిధంగా ఉపాధ్యాయుల నియామకం కూడా చేయడం జరిగిందని, క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు, త్వరలో మహబూబ్ నగర్ జిల్లాలో సైనికస్కూల్ మరియు నవోదయ పాఠశాలలను ప్రారంభిస్తామని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదివే పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పిఆర్టియు తెలంగాణ ఆధ్వర్యంలో సన్మానించారు.

పీఆర్టీయూ తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి



తదనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ శంకరంపేట యుగంధర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోనెల శ్రీధర్, భూపతి సింగ్ ఆధ్వర్యంలో జితేందర్ రెడ్డి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై శ్యామ్ బాబు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కెంచ రాఘవేందర్, జైపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సోమనాథ్, శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సిములు, అడ్డాకల్ అధ్యక్షుడు దండు రాఘవ, నవాబుపేట అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ సుందర్ రెడ్డి, రామకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు మహేష్, హన్వాడ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర రెడ్డి, పర్వతాలు, మూసాపేట మండల ప్రధాన కార్యదర్శి సురేష్, మహబూబ్ నగర్ మండల ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, చౌదర్ పల్లి సురేష్, దేవరకద్ర మండల ప్రధాన కార్యదర్శి నరేందర్, మండల బాధ్యులు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘాల ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ప్రేమకు శుభాకాంక్షలు తెలియజేసినమాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

కల్వకుర్తి జనవరి 5 (ప్రజా జ్యోతి) మారుమూల రెడ్యతాండ నుంచి ఉబ్ తెలంగాణ రాష్ట్రం "డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ సెక్రెటేరియట్ " ఉద్యోగ సంఘం ఎన్నికల్లలో ప్రధాన కార్యదర్శి గా భారీ మెజార్టీతో విజయం సాధించిన జరుపులావత్ ప్రేమ్ కు మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ఈ రోజు రాష్ట్ర సెక్రెటేరియేట్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఉద్యమమే తన ఊపిరిగా పెట్టుకొని విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు చేసి, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషిస్తూనే గ్రూప్ 2 ఉద్యోగం సాధించి రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగం చేస్తూ గత ప్రభుత్వంలో బంగారు తెలంగాణ భాగమై మరియు ఇప్పుడు ప్రజా పాలనలో భాగంగా పనిచేస్తూ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు నిర్వహించాలని 10 సంవత్సరాలు పోరాటం చేసి ఇప్పుడు తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా జరిగిన ఉద్యోగ సంఘ ఎన్నికలలో ప్రేమ్ భారీ మెజారిటీ తో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్,జిల్లెల్ల దేవాలయ చైర్మన్ కొమ్మగోని రవి గౌడ్, రమణ గౌడ్, బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

జడ్చర్ల : జనవరి 5 (ప్రజాజ్యోతి) నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను సంఘం ఉపాధ్యాయులతో కలిసి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు నిరుపేదల అధికంగా ఉంటారని వారికి నాణ్యమైన విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ పాఠశాలలను





ప్రోత్సహించేందుకే తాను ఈ సంవత్సరం నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు శూలను అందజేశానని వారిని మరింత ప్రోత్సహించేందుకు వచ్చేస్తా మాత్రం శూల తో పాటు బ్యాక్ వాటర్ బాటిల్ అందజేస్తానని హామీ ఇచ్చారు పిఆర్టియు సంఘం నాయకులు ఉపాధ్యాయుల హక్కుల కొరకు పోరాడుతూనే విద్యార్థుల భవిష్యత్తుకై పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత బాదేపల్లి మార్కెట్ చైర్మన్ జ్యోతి వైస్ చైర్మన్ రాజు గౌడ్ పిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఐదు మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు ఉపాధ్యాయులు కౌన్సిలర్ చైతన్య చౌహన్ కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామసేన వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

నాగర్ కర్నూలు,జనవరి 05ప్రజా జ్యోతి: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీరామ సేన వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో ఆదివారం జిల్లా నూతన కార్యవర్గాన్ని అధ్యక్షుడు తీగల





భాస్కర్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను గౌరవాధ్యక్షులుగా ఖానాపూర్ శ్రీనివాసులు, కన్వీనర్గా తీగల భాస్కర్,అధ్యక్షులు గా దాసరి గొల్ల నిరంజన్, జనరల్ సెక్రటరీగా ఏటిగడ్డ శ్రీనివాసులు,క్యాషియర్గా రాగిశెట్టి పుల్లయ్య, న్యాయ సలహాదారుగా గుర్రం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం సభ్యులు తెలిపారు.

# విధ్యా వ్యవస్థలో మార్పులు అవసరం

-విధ్యా మండలి చైర్మన్ వి.బాలకృష్ణారెడ్డి

నాగర్ కర్నూల్, జనవరి 05ప్రజాశక్తి విద్యా వ్యవస్థలో మారుతున్న కాలానికి అనుగుణంగా ఉన్నత విద్యా వ్యవస్థ లో మార్పులు జరగాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్య చదివిన యువత ఉద్యోగ,ఉపాధి అవకాశాలలో వెనుకబడుతున్నారని దీనికి కారణం వారు చదివిన చదువుకు చేస్తున్న పనికి సంబంధం లేకుండా పోయిందని,ఉన్నత విద్య పూర్తి చేసిన వారు ఉద్యోగం,ఉపాధి అంశాలు పొందాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించిందన్నారు.జనవరి 8న ఇంజనీరింగ్,పీజీ డిగ్రీ కళాశాలలలో మేధోమధనం కార్యక్రమం చేపట్టనున్నారని సిలబస్ మార్పుతో పాటు ఉన్నత విద్య చదివే విద్యార్థులు పోటీ పరీక్షలకు అవసరమైన 200 పేజీలతో కూడిన స్టడీ మెటీరియల్ తయారు చేస్తున్నారన్నారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు ప్రతిపాదనలు ఇచ్చారని వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు అని తెలిపారు.



## పేద ప్రజల ఆరోగ్యానికి సీ ఎం ఆర్ ఎఫ్ ఆర్థిక భరోసా

* లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, జనవరి 05 ( ప్రజాజ్యోతి ):** స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జఫర్ గడ్ మండలానికి చెందిన 14 మందికి 5 లక్షల 31 వేల 500 రూపాయల విలువగల చెక్కులను, చిల్పూర్ మండలానికి చెందిన 6 కి 2 లక్షల 01 వేయి రూపాయల విలువగల చెక్కులను మరియు స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు 5 లక్షల 72 వేల రూపాయల విలువగల చెక్కులను మొత్తం మూడు మండలాలకు సంబంధించిన మొత్తం 35 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 13 లక్షల 04 వేల 500 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఎంతో నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికి పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ ఛైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, నీల గట్టయ్య, బూర్ల శంకర్, పోగుల సారంగపాణి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షలతో మున్నూరు కాపు మినీ ఫంక్షన్ హాల్ మంజూరు

* ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, జనవరి 05 ( ప్రజాజ్యోతి ) :** నియోజకవర్గ కేంద్రంలోని సిరిపురం గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించిన శివునిపల్లి మున్నూరు కాపు పరపతి సంఘం మొదటి వార్షిక సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పరపతి సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పరపతి సంఘం ఏర్పాటు చేసి శివునిపల్లి మున్నూరుకాపు కులస్తులను ఏకం చేయడం అభినందించదగిన విషయమని తెలిపారు. పరపతి సంఘం ద్వారా ఆపద సమయంలో రుణ సదుపాయం కల్పించడం, సభ్యులు చనిపోతే ఆర్థిక సహాయం చేయడం చాలా విషయమని అన్నారు. రానున్న రోజులలో మున్నూరు కాపు పరపతి సంఘం ఆర్థికంగా ఎదగాలని నిరుపేదలకు, విద్యార్థులకు సహాయం చేయాలని సూచించారు. ఎవరైనా కలిసి ఉండడం బలాన్ని ఇస్తుందని వెల్లడించారు. మున్నూరు కాపు మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వచ్చే ఏడాది రెండవ వార్షికోత్సవం నూతన ఫంక్షన్ హాల్లో జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పరపతి సంఘం కార్యవర్గం, సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు,ఇళ్ల స్థలాల కోసం ధర్నా

* సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి
* సిపిఎం మండల కార్యదర్శి మునిగేల రమేష్



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, జనవరి 05 ( ప్రజాజ్యోతి ) :** మండల కేం ద్రంలో సిపిఎం కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో వేలాది మంది పేదలు ఇల్లు ఇండ స్థలాలు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల ముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి స్తామని చెప్పిన పాలకులు ఇప్పటివరకు నెరవేర్చలేదని, వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు కట్టించాలని డిమాండ్ చేశారు. ఇ ళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ కట్టించాలని కోరారు. పేదలందరు రేషన్ కార్డు లేక చాలా కుటుం బాలు ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని వెంట నే అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. పేదలందరికీ రేష న్ కార్డులు మంజూరు చేయాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించబడుతుందని ఇల్లు లేని నిరుపేదలు ప్రజలు ఈ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాయకులు కొడపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, చిలుముల భాస్కర్, తోడెంగల ఐలయ్య, కతుల రాజు, యార మోహన్ మునిగే నరసింహులు, మంద మహేందర్, కత్తుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు నిడలో విద్యుత్ శాఖ అధికారులు

- భయ ఆందోళనతో జీవిస్తున్న గ్రామాల ప్రజలు



**పర్వతగిరి, జనవరి 05 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలంలోని రావురు గ్రామానికి చెందిన బండి సతీష్ ఇంటి పైన గ్రామానికి వెళ్లే విద్యుత్ లైన్ ఉండటంతో ఎన్నోసార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న నాథుడే లేడని వాపోతున్నారు.. చిన్న పిల్లలు, మహిళలు స్లాప్ పైయికి ఎక్కుతారని అనుకోకుండా జరగరానికది జరిగితే బాధ్యులు ఎవరని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ఇంటి పై ఉన్న విద్యుత్ వైర్లను తీసివే సి నూతన లైన్లు నిర్మించి ప్రమాదాల బారిన పడకుండా కాపాడని కోరుతున్నారు. మండలంలోని దౌలత్ నగర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో వ్యవసాయ బావులు, బోర్లకు సరఫరా అయ్యే 11 కెవి విద్యుత్ లైన్ లోని ఓ వైరు లూజ్ అయి ఎస్సీ కాలనీలోని ఇండ్లపై దగ్గరికి వేలాడుతుండడంతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురి చెందుతున్నారు. గతంలో సైతం వర్షాకాలంలో రెండుసార్లు ఇలాగే జరిగిందని, అప్పుడు మామూలుగా మరమ్మత్తులు చేసి వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్రిందికి వేలాడిన విద్యుత్ వైర్ తో పెద్ద ప్రమాదం పొంచి ఉందని, సుమారు 20 కుటుంబాల ఇళ్లపై నుంచి ఈ లైను వెళ్లిందని వాపోతున్నారు. ఈ విషయం స్థానిక విద్యుత్ అధికారులకు చెప్పిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని బర్ల సుజాత, బర్ల లావణ్య, ఉమా, కోమల, యాకయ్య, రాములు, స్వామి, సారమ్మ తదితరులు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ ఆఫీసర్లు వ్యవసాయ విద్యుత్తు లైను కాలనీలో నుంచి కాకుండా, పక్కనే ఉన్న పొలాల మీదుగా మళ్ళించాలని వారు కోరుతున్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని గెలిపించాలి



* టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ,
* కోశాధికారి కొండ నాగమల్లయ్య
* టీఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**తొర్రూరు , జనవరి 5 ( ప్రజా జ్యోతి )** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపిద్దామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి కొండ నాగమల్లయ్య అన్నారు. ఆదివారం టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎండి రఫీ అధ్యక్షతన జడ్.పి.హెచ్.ఎస్ తొర్రూరు పాఠశాల ఆవరణంలో టీఎస్ యుటిఎఫ్ 2025 నూతన డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం మరో మారు నర్సిరెడ్డి ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని తెలంగాణలో 5,8 తరగతులలో నో డిటెన్షన్ విధానాన్ని రద్దు పరచవద్దని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కొండ నాగమల్లయ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐటీ స్లాబ్ రేట్లు తగ్గించాలని సేవింగ్స్ పరిధి పెంచాలని సిపిఎస్ రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని పిఆర్సి నివేదిక చెప్పించుకుని వెంటనే అమలు చేయాలని సమ్మె చేస్తున్న ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని మినిమం టైం స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్, మండల ఉపాధ్యక్షులు మల్లయ్య, చైతన్య, కోశాధికారి యాకేందర్, కార్యదర్శులు రాయలు, శంకర్ సభ్యులు మహేందర్, మహేష్, పల్లవి స్రవంతి, విజయ, నాగు మీరా, రంజిత్, యాకూబ్, లింగరాజు, నరసయ్య, వెంకటేశ్వర్లు, యాకయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సేవలు అభినందనీయం

పెండింగ్ డిఏలు విడుదల చేయాలి



**తొర్రూరు, జనవరి 5( ప్రజా జ్యోతి )** పెన్షనర్ల సేవలు అభినంద నీయమని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి రాజయ్య, వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు తక్కలపల్లి రవీంద్రరావు అన్నారు ఆదివారం తొర్రూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పెన్షనర్స్ డే నిర్వహించారు. పలువురు పెన్షనర్లను శాలువా మెమెంటో తో సత్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న డిఏలు, మెడికల్ బిల్లులను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు., పెన్షనర్లకు బస్సు పాస్ రాయితీ సౌకర్యం, స్పెషల్ టీచర్లకు నోడల్ ఇంక్రిమెంట్లు, పెన్షన్ల కోసం ఏర్పాటుచేసిన వెన్ నెట్ సెంటర్లను ప్రభుత్వం బలోపేతం చేసి మందులు ఇతర సౌకర్యాలు కల్పించాలని ఫౌండేషన్ నిర్వాహకులు రవీంద్ర మాట్లాడుతూపెన్షనర్లు తమ ఉద్యోగ జీవితంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను ఎంతోమందిని, ఉన్నత స్థానాల్లో నిలబెట్టారని , పెన్షనర్లు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత సేవలు అందించాలని సూచించారు, వారి సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం ఆల్ పెన్షనర్స్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాయిత వీరయ్య, కార్యదర్శి కే వెంకటాచారి, నాగేశ్వర్, నారాయణ, బికోజి, లలిత, మనోహర్, ప్రేమ్ సింగ్, ఉప్పలయ్య, మధురా దేవి, మనోహర్, విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# 7న తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా




- సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య

**మరిపెడ,జనవరి05(ప్రజాజ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనవరి 7న తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు లబ్ధిదారులు వ్యక్తిగత దరఖాస్తులతో తరలిరావాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య పిలుపునిచ్చారు.ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఐ (ఎం) జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అలవాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 48 గ్రామపంచాయతీలల్లో 20 గ్రామాలలో, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఐదు వార్డులలో సిపిఐ(ఎం)బృందం 8 టీంల ద్వారా సర్వే నిర్వహించినట్లు తెలిపారు.ఈ సర్వేలో కొన్ని సమస్యలు మా దృష్టికి వచ్చినట్లు వాటి వివరాలను ఆయన వెల్లడించారు. మండలంలో వీరారం,ఉల్లెపల్లి,తాళ్ల ఉకల్, తదితర గ్రామాలలో దళితుల కు పట్టాలు ఇచ్చారు కానీ అట్టి భూమి ఎక్కడుందో ఇంతవరకు ప్రభుత్వాలు చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారంతా వ్యక్తిగత దరఖాస్తులతో తాహసిల్దార్ కార్యాలయం ముందుకు ధర్నాకు రావాలని ఆయన దళితులకు పిలుపునిచ్చారు.అంతేగాక ప్రజాపాలన లో ప్రజలు గ్యాస్, విద్యుత్తు, ఆసరా పింఛన్లు, కౌలు రైతులు,తదితర సమస్యలపై ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకొని సంవత్సరం పూర్తయిందని తెలిపారు.కానీ ఇందులో తండాలలో ఎస్సీ ఎస్టీ బీసీ అట్టడుగు వర్గాల ప్రజలకు ఇంకా కొంతమందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు కావడం లేదన్నారు.విద్యుత్ అధికారులకు, గ్యాస్ ఏజెన్సీల వద్ద ఫిర్యాదు చేసిన అధికారులకు, ఇతర డిపార్ట్మెంట్ల అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీ కాలనీ, బొత్తల తండ,కున్యా తండా, మందుల కాలనీ,ఇందిరానగర్, తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తేలింది అన్నారు.నీళ్లు వచ్చిన పైపులు లీకేజీలు బురద నీరు వస్తుందని పేర్కొన్నారు.పట్టణ నడిబొడ్డున సెంటర్ లైట్లు సక్రమంగా వెలగటం లేదని ఈ లైట్లు పేరుతో లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రయోజనం లేదన్నారు. మండలం లోగ్రామపంచాయతీలకు నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు విద్యుత్తు లైట్లు వెలిగించలేక చేతులు ఎత్తేసారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతగానో ఎదురు చూసామన్నారు. అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు జరుగుతున్నప్పటికీ అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇల్లు లేని నిరుపేదలకు మాత్రమే ఇల్లు ఇవ్వాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. దివ్యాంగులకు ఇటీవల కాలంలో సదరం సర్టిఫికెట్ పేరుతో పర్సంటేజీలు తగ్గిస్తున్నారని వికలాంగులకు పింఛన్లు రాకుండా ఆగిపోయినట్లు వారు మాకు ఆవేదన వినిపించాయన్నారు. దీని ఫలితంగా పింఛని రాని పరిస్థితి వికలాంగులకు ఉందని వారంతా వ్యక్తిగత దరఖాస్తులతో తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు రావటానికి సిద్ధంగా ఉన్నారని వారంతా రావాలని వారికి విజ్ఞప్తి చేశారు.కౌలు రైతులను ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి గత అనేక సందర్భాల్లో చెప్పారని నిన్నటి క్యాబినెట్ సమావేశంలో కౌలు రైతుల సమస్య చర్చించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.లేనియెడల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం)మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజయ్య, మండల కమిటీ నాయకులు జిన్న లచ్చన్న,కొండ ఉప్పలయ్య,ఇతర ప్రజా సంఘాల నాయకులు నవిలే వెంకన్న, వడ్లకొండ ఉప్పలయ్య,అనపర్తి ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు

**అండగా జేడి ఫౌండేషన్ ఉంటుందని హామీ..**

**పర్వతగిరి, జనవరి 05 (ప్రజాజ్యోతి)** మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన బుర్కి అశోక్ (30) 2013 సంవత్సరంలో ఆనారోగ్యంతో కుడికాలికి పుండు అవడంతో ఎన్ని హాస్పిటల్లో తిరిగినా ఫలితం లేక మోకాలు కింది వరకు కాలును తీసివేశారు అప్పటి నుండి ఇంటికే పరిమీతమైన అశోక్ ను తల్లితండ్రులు పోషిస్తున్నారు. ప్రస్తుతం వారి తల్లిదండ్రులు సోమయ్య-సోమమ్మ వృద్ధాప్యంలో ఉండటంతో పోషణ భారం అవుతుందని స్థానిక పరిచయస్తుల ద్వారా మాజీ సిబిఐ డైరెక్టర్ ఐపియస్ అధికారి జేడి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకువెళ్ళగా జేడీ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ కవిత రెడ్డి దృష్టికి ఉమ్మడి వరంగల్ జిల్లా జేడీ ఫౌండేషన్ కన్వీనర్ గుడెల్లి శివకుమార్ తిసుకొని వెళ్ళగా వారితో పాటు తదితరులు కల్లెడ గ్రామంలోని అశోక్ నివాసానికి వచ్చి ఆర్థిక పరిస్థితులపై ఆరా తీశారు.అశోక్ కిరాణా షాపు లేదా చేప్పుల షాపు కాని ఏర్పాటు చేపించి జీవనభృతి కోరకు సహకరించాలని కోరగా తప్పకుండా జేడీ ఫౌండేషన్ సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు.కార్యక్రమంలో ప్రేస్ క్లబ్ మండల అధ్యక్షులు నాగరాజు,నాగుల రాజు, గూడ నరేందర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

**దామెర, జనవరి05, ప్రజాజ్యోతి:** దామెర మండలం తక్కల్లపహాడ్ టీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు దాడి రవి, దాడి భిక్షపతి లు ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సభను పురస్కరించుకొని ఆదివారం మాజీ సర్పంచ్ బింగి రాజేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి భిక్షపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ప్రకాష్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ఇంద్రయ్య, అశోక్, రాజ్ కుమార్, నాగేందర్, శ్రీనివాస్, రవీందర్, మహేందర్,విజేందర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరిపెడ నివాసి యువనిత్ రెడ్డి కి గోల్డ్ మెడల్



**మరిపెడ,జనవరి05(ప్రజాజ్యోతి)** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఆర్ఎస్ ప్లాజా బుక్స్ డిస్ట్రిబ్యూటర్, పోప్రే ఈటర్ రేసు. సునీత, సత్తిరెడ్డి దంపతుల పెద్ద కుమారుడు రేసు. యువనిత్ రెడ్డి ఖమ్మం జిల్లాలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుకుంటూ, క్రీడల్లో రాణిస్తున్నారు.ఈ క్రమంలోనే ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ కర్ణాటక రాష్ట్రంలోని పుత్తూరు జిల్లాలో ఇటీవల జరిగిన నేషనల్ భూడోకన్ 42 కరాటే పోటీల్లో మొదటి బహుమతిగా గోల్డ్ మెడల్ సాధించాడు.అదేవిధంగా ఈనెల 4వ తారీఖున హైదరాబాదులో జరిగిన ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ కరాటే పోటీల్లో గెలుపొంధి సిల్వర్ మెడల్ సాధించాడు.దీంతో మున్సిపాలిటీ ప్రజలతో పాటు,బంధు మిత్రులు యువనిత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

* వర్ధన్నపేట ఎస్సై బి, చందర్




**వర్ధన్నపేట జనవరి 05 (ప్రజా జ్యోతి):** రహదారి భద్రత వారోత్సవాలు జనవరి 1 నుండి , 31వరకు వర్ధన్నపేట పోలీసు వారు వినూత్న కార్యక్రమం చేపట్టినారు. వర్ధన్నపేట ఎస్సై బి చందర్ మరియు సిబ్బంది వర్ధన్నపేట పట్టణంలో వాహనదారులకు రహదారి భద్రత విషయంలో తగు సూచనలు ఇస్తూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి బైకులు నడపాలని, హెల్మెట్ ధరించిన వాహనదారులను అభినందిస్తూ, హెల్మెట్ ధరించని వాహనదారులకు గులాబీ పువ్వు ఇస్తూ హెల్మెట్ ధరించాలని సూచించనైనది. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రమాదానికి గురై కుటుంబానికి దూరం కావద్దని యువతకు సందేశం ఇవ్వనైనది.

## రాజకీయ ఉనికి కోసమే కవిత బీసీ నినాదం

*యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం

**వర్ధన్నపేట జనవరి 05 (ప్రజా జ్యోతి ) :** దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి పదవి బీసీకి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం డిమాండ్ చేశారు. ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాజకీయ ఉనికి కోసమే కవిత బీసీ నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు.పదేళ్లలో బీసీలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు కొత్తగా న్యాయం చేస్తానంటే నమ్మేందుకు బీసీలు అమాయకులు కాదన్నారు.బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా,వారికి న్యాయంగా అందించవలసిన నిధులను కూడా ప్రక్కదోవ పట్టించారని ఆరోపించారు.అధికారం పోయిన తర్వాత కపట ప్రేమ చూపుతో కల్వకుంట్ల కుటుంబం ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమై మొసలికన్నీరు కారుస్తుందని విమర్శించారు. బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ కు బీసీలు గుర్తుకు రావడం విచిత్రంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల గొంతు కోసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని మండిపడ్డారు.బీసీలంతా ఈ కుట్రలను గమనించి బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కోసం పెద్దపీట వేస్తుంటే,బీఆర్ఎస్ కు నచ్చడం లేదని అందుకే ఈ దొంగ దీక్ష పేరిట డ్రామాలు మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### డాక్టర్ రాజ్ కుమార్

భువనగిరి,జనవరి 5(ప్రజాజ్యోతి)
నిన్న రాత్రి భువనగిరి మండలంలోని బండ సోమవారం గ్రామంలో యంగ్ఇండియా యంగ్ లీడర్షిప్,వన్ స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్ ఎన్జీవో ఆర్గనైజేషన్ ప్రారంభించడం జరిగింది.దీనిలో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్





చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ లీడ్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో యువత వారి లక్ష్యాలు సాధించడానికి కావలసిన దిశా నిర్దేశాన్ని ఇస్తూ వారి ఎంచుకున్న రంగంలో రాణించడానికి కృషి చేస్తుంది అని పేర్కొన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీపీ,బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్ మాట్లాడుతూ యువత అభివృద్ధి దేశ అభివృద్ధి అని పేర్కొన్నారు యువత చెడు మార్గాలు,వీడండి అనుకున్న లక్ష్యాలు సాధించండి అని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంబోజు మల్లేశం,జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి కోశాధికారి నిలుగొండ వెంకట రాజు,కార్యనిర్వహక సభ్యులు సంపత్ కుమార్ గౌడ్,గాజుల వెంకటేష్,శ్రవణ్ రెడ్డి దంతూరి శ్రీనివాస్ గౌడ్ గ్రామ యువతీ యువకులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న అడ్డగూడూరు పోలీసులు

అడ్డగూడూర్ జనవరి 5 (ప్రజా జ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం పరిధిలోని అడ్డగూడూరు స్టేజి వలిగొండ తొర్రూర్ ప్రధాన జాతీయ రహదారి వద్ద అడ్డగూడూరు పోలీసు బృందం డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎస్సై డి నాగరాజు ఆదేశాల మేరకు ఏఎస్ఐ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఏఎస్ఐ ఈశ్వరయ్య మాట్లాడుతూ..హెల్మెట్ ధరించడం వల్ల



వాహన దారునికి అనుకోని ప్రమాద సంఘటన సంభవిస్తే ప్రాణాని రక్షించుకోవడానికి హెల్మెట్ కాపాడుతుందని వాహనదారుడు బయటికి వెళ్ళేటప్పుడు సరైన పత్రాలతో (లైసెన్సు,ఆర్ సి, ఆధార్ కార్డ్)తో పాటు వాహనానికి సంబంధించిన వివిధ పత్రాలు వాహనదారుడు రోడ్డుపైకి వెళ్లేటప్పుడు తన వద్ద ఉంచుకోవాలని అన్నారు.రోడ్డుపై వెళ్లే వాహనదారుడు సవ్యంగా గమ్యానికి చేరేలా చూడడమే మా బాధ్యతగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రజినీకాంత్,రాజు,విజయ్ ఉన్నారు.

## పెరిక కులస్తులంతా ఐక్యంగా ఉండాలి

### పెరిక హాస్టల్ అభివృద్ధికి కృషి చేయాలి

### పెరిక హాస్టల్ అధ్యక్షుడిగా హసనాబాద రాజేష్

కోదాడ టౌన్ ,జనవరి 5( ప్రజా జ్యోతి):
పెరిక కులస్తులంతా ఐక్యంగా ఉండి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పలువురు పెరిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పెరిక



హాస్టల్ కు నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన అధ్యక్షులు హసనాబాద రాజేష్ గౌరవ అధ్యక్షులు పాయిలి కోటేశ్వరరావు లకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిక కులస్తులంత ఐక్యంగా ఉండి అంతా ఒక తాటిపై నిలబడి ఎలక్షన్లు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పెరిక హాస్టల్ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెరిక సంఘం నాయకులు కృష్ణా, ప్రభాకర్, రామినేని శ్రీను, బొలిశెట్టి కృష్ణయ్య, పత్తిపాక జనార్ధన్, రామినేని సత్యనారాయణ, వనం నాగేశ్వరరావు, కేయస్ రావు, బచ్చు శ్రీను, బత్తిని కృష్ణ,బుడిగం కిరణ్, జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలసిన కుందూరు వెంకటరెడ్డి

**హాలియా,జనవరి5(ప్రజా జ్యోతి) :** పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి కలిశారు. ఆదివారం నాగార్జునసాగర్ విజయ విహార్ హోటల్ లో నిర్వహించిన గిరిజన ఆదివాసి శిక్షణ శిబిరానికి విచ్చేసిన ఆయనను మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి మర్యాదపృహంగా కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.

# బిడ్డల భవిష్యత్తే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు

### పెంచిన డైట్ చార్జీల మేరకు మెనూ పెడుతున్నారా లేదా పరిశీలించేందుకే పర్యటన

### రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మన బిడ్డలు బాగుండాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

యాదాద్రి భువనగిరి, జనవరి 05(ప్రజాజ్యోతి):
ఆదివారం మధ్యాహ్నం ఆయన హైదరాబాదు నుంచి వరంగల్ వెళుతూ మార్గమధ్యంలో బీబీనగర్ లోని ఎస్సీ, బిసి బాలికల రెసిడెన్షియల్



పాఠశాలను ఆకస్మికంగా పర్యటించారు. విద్యార్థులకు అందుతున్న మెనూ, కాస్మోటిక్ ఛార్జీల వివరాలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. డైట్ చార్జీలు పెంచక ముందు, పెంచిన తర్వాత మెనూ లో వచ్చిన మార్పులు నాణ్యత పాటిస్తున్నారా లేదా, శుభ్రత ఎలా ఉంది అన్ని విశేషాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత స్టోర్ రూమ్ను , తరగతి గదులను స్వయంగా తిరిగి పరిశీలించారు. విద్యార్థినీలకు అందుతున్న వైద్య సహాయం వారి ఆరోగ్య వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించారు. బోధన, బోధ నేతర సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ వసతిగృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రజా ప్రభుత్వం తెలిపారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందితేనే వారు శారీరకంగా మానసికంగా బలంగా ఎదుగుతారని ఎదిగే సమయంలో కావలసిన పోషకాలు అందిస్తేనే మెదడు చురుకుగా పనిచేసి టీచర్లు బోధించే పాటాలను పూర్తిస్థాయిలో అర్థం



చేసుకుంటారని వివరించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచినట్టు తెలిపారు. పెంచిన చార్జీల మేరకు హాస్టల్లో మెనూ అందిస్తున్నారా లేదా అనే విషయాలను నెలలో ఒకసారి హాస్టల్లో పర్యటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించింది అందులో భాగంగా తాను బీబీనగర్ హాస్టల్ ను సందర్శించినట్లు తెలిపారు. క్యాబినెట్ సహచరులు మొదలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తరచూ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అందుతున్న సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బీఎస్పీ రాష్ట్ర నాయకులు డాక్టర్ యేకుల రాజారావు

### కండువా కప్పి ఆహ్వానించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

మల్లేపల్లి,జనవరి 5,( ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని చింతకుంట్ల గ్రామపంచాయతీ డిఎంకుంటకు





చెందిన బీఎస్పీ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు, బీఎస్పీ ఈసీ మెంబర్ , బీఎస్పీ రాష్ట్ర నాయకులు, రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ , బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారిని తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే బాలునాయక్ కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. రాజారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ దేయంగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విధానాలను మహాపురుషుల ఆశయాలను కొనసాగిస్తున్న మరియు బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి లక్ష్యంగా ఆకాంక్షల కనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గం లో ఎమ్మెల్యే బాలునాయక్ అమలు చేస్తున్న ప్రజా పాలన కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరాను అని చెప్పారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి పట్టణంలో ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి డాక్టర్ యేకుల రాజారావుని కాంగ్రెస్ పార్టీలో కి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి ,నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరజ్ ఖాన్, కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేష్ చౌహన్, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు యేకుల సురేష్ మాజీ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్ , రవి , శ్రీరాములు ఉప సర్పంచ్ గంధం సురేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయినిచంద్రమౌళి, వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోమటి రెడ్డి.... మీ పీఏ కు ఇది తగునా...?

- 16ఎకరాల భూమి అక్రమ కొనుగోలు
- చదును పేరుతో 200ఎకరాల సాగు చేసే రైతులకు బాట లేకుండా చేస్తున్న వైనం
- ఇదేంటని ప్రశ్నించిన గిరిజనులపై బౌన్సర్లతో దాడి
- న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగిన బాధితులు

తుంగతుర్తి, జనవరి 5,( ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామం సింగరం తండా పక్కన ఉన్న 16 ఎకరాల భూమిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన వెంకటయ్య అనే వ్యక్తి 15 సంవత్సరాల క్రితం కొనుకున్నాడు. 15 సంవత్సరాల క్రితం నుంచి భూమిని సాగు చేసుకోలేదు. రెండు వందల ఎకరాల స్థానిక గిరిజనుల భూమికి ముఖ్య దారిగ ఈ భూమి ఉంది. 40 సంవత్సరాలుగా కూడా ఈ బాటే వాడకంలో ఉంది. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పీఏ దుద్దిగాని సైదులు ఎకరాం ఇరవై 22లక్షలకు కొనుక్కున్నానంటూ భూమి మీదకు జేసీబీలు, హైదరాబాద్, నల్గొండ, నకిరేకల్ కు చెందిన బౌన్సర్లను తీసుకుని వచ్చి ఆ ఎకరాలను చదును చేస్తున్నాడు. మాకు బాటగా ఉన్న ఈ భూమిని తమకు తెలియకుండా అక్రమ కొనుగోలు చేశాడంటూ గిరిజనలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించిన గిరిజనులపై బౌన్సర్లతో దాడి చేయించాడు. మహిళలు అని కూడా చూడకుండా విచక్షణా రహితంగా కొట్టించడంతో పాటు కులం పేరుతో దూషణలు చేయించాడు. తమ 200ఎకరాల భూములకు బాటగ ఉన్న ఈ భూమిని అవసరమైతే తామే కొనుగోలు చేస్తామని చెబుతున్నా%స్త్ర% సైదులు అక్రమ కొనుగోలు చేశాడని గిరిజనులు అరోపిస్తున్నారు. వెంటనే మంత్రి కోమటి రెడ్డి స్పందించి తమకు న్యాయం చేయడంతో పాటు చట్టరీత్యా సైదులుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సింగరం తండా గ్రామ గిరిజనులందరూ భూమి ఎదుటే ఆందోళనకు దిగారు. ఇప్పటికైనా మంత్రి స్పందించి గిరిజన రైతులకు తగు న్యాయం చేయాలని కోరుతున్నారు.





## గ్రామాల్లో ప్రజల అభివృద్దే మా ధ్యేయం- ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

నిడమానూరు ,జనవరి05(ప్రజాజ్యోతి):
నాగార్జున సాగర్ నియెజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో ప్రజల అభివృద్దే మా ధ్యేయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం నిడమనూరు మండలంలోని ఊట్కూరు, వెంకటాపురం



గ్రామానికి చెందిన ఇరువురు దివ్యాంగులకు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి సొంత నిధులతో బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగులకు ఏళ్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.సమాజంలో దివ్యాంగులను ప్రతి ఒక్కరు గౌరవించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సత్యం, మాజీ జెడ్పీటిసి నందికొండ రాజేశ్వరిమట్టారెడ్డి,ముంగి శివ మారయ్య, కొండ శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్య, నర్సింగ్ విజయ్ , వెంకట రమణ, నర్సింగ్ శ్రీను, నాగయ్య, రవి, సైదులు,సతీష్, రవి, కార్యకర్తలు ,తదితరులు, పాల్గోన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కు ప్రజలందరి భాగస్వామ్యం అవసరం

### బికేఎన్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్

మిర్యాలగూడ, జనవరి 05,( ప్రజాజ్యోతి ):
ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం లేకుండా ప్రభుత్వాలు గానీ పాలకులు గానీ రాజ్యాంగం పట్ల విధేయత కలిగి ఉండలేరని కుల నిర్మూలన పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్ అన్నారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక, ప్రోగ్రెసివ్, సమూహ రైటర్స్ ఫోరం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సామాజికవేత్త డాక్టర్ రాజు అధ్యక్షతన 75 ఏళ్ల భారత రాజ్యాంగం – సవాళ్లు అనే అంశంపై చర్చా వేదిక స్థానిక మిర్యాలగూడలోని బీసీ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా



అభినవ్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అర్థం చేసుకునే విధానంలో మనిషి మనిషికి తేడాలు ఉన్నాయని సరైన విధానంలో ఆలోచించినట్లయితే రాజ్యాంగం అందరికీ సమన్యాయాన్ని కల్పించిందని అన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ ముప్వా రామారావు మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు పోస్టులు పెడుతున్నారని రాజ్యాంగాన్ని చదివి అర్థం చేసుకున్నట్లయితే రాజ్యాంగ విలువలు తెలుస్తాయని సరైన అవగాహన లేకుండా పోస్టులు పెట్టడం తగదని అన్నారు. విద్యావంతుల వేదిక అంబటి నాగయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి పార్లమెంటుకు సమర్పించేటప్పుడు భారతదేశ ప్రజలమైన మేము తమకు తాముగా ఈ రాజ్యాంగాన్ని సమర్పించుకుంటున్నాము అని అనడంలోనే ప్రజాస్వామ్యం నిమిడి ఉందని అన్నారు. అంతటి గొప్పదైన రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమూహ రైటర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ, కుల వివక్షత పోరాట సమితి నాయకులు రెమడాల పరశురాం, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, జై కొండల్ రెడ్డి,కోల శ్రీనివాస్, డిటిఎఫ్ గణేష్, మైనార్టీ నాయకులు మౌజం హుస్సేన్, డాక్టర్ సాహితీ, అరుణ, సుజాత, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది- టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

నిడమానూరు,జనవరి 05(ప్రజాజ్యోతి): జల్–జమీన్–జంగిల్ నీరు, భూమి,అటవీ వనరులు నినాదాన్ని ఆధారంగా తీసుకుని గిరిజనుల హక్కుల సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. ఆదివారం నాగార్జునసాగర్ లోని విజయ్ విహార హెూటల్లో నిర్వహించిన నేటి నుంచి వారం రోజుల పాటు జరగనున్న ఆదివాసీ శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సహజ వనరుల పై గిరిజనుల హక్కుల కోసం రాహుల్ గాంధీ యాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ



ప్రధానిగా చూడటం తమ కల అని, ఆ కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు, బాధలను అర్థం చేసుకోవడమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లక్ష్యమని వివరించారు.గిరిజన హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శిస్తూ, రాహుల్ గాంధీ గిరిజన అభివృద్ధి కోసం పరితపిస్తున్న నాయకుడని ప్రశంసించారు. సహజ వనరుల పై గిరిజనుల హక్కుల కోసం రాహుల్ గాంధీ యాత్ర చేశారని గుర్తుచేశారు. ప్రధానిగా రాహుల్ గాంధీ చూడాలని తమ కల అని.. కల కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని సూచించారు. ప్రజల ఆక్రందన, ఆవేదనను అర్థం చేసుకోవడమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లక్ష్యమని చెప్పారు. గిరిజనుల హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధి కోసం పరితపిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. నాగార్జున సాగర్ అంటేనే శిక్షణ శిబిరాలకు నిలయమని చెప్పారు. బుద్ధుడికి నిలయమైన నాగర్జున సాగర్లో గిరిజనులు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. నాగార్జునసాగర్ శిక్షణ శిబిరాలకు నిలయమని, ఈ ప్రాంతం గిరిజన శిక్షణకు అనువుగా ఉందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గిరిజనుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తోందని, అటవీ హక్కుల చట్టం తీసుకురావడంలో తమ పాత్రను గుర్తుచేశారు. కులగణన సర్వే పై చర్చ కొనసాగుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, సర్వే 90% పూర్తయిందని తెలిపారు. గిరిజనులు తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా నిలవాల్సిన అవసరాన్ని ఉద్ఘాటించారు.ఈ శిక్షణ శిబిరంలో ఏఐసీసీ ఇన్చార్జ్ దీపా దాస్ మున్షి, కో– ఆర్డినేటర్ కొప్పుల రాజు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఇతర డీసీసీ అధ్యక్షులు, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అభ్యర్థులు ,ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు,సీనియర్ నేతలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు ,పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

* ప్రిన్సిపాల్ రాంప్రసాద్




**నాగిరెడ్డిపేట్, జనవరి05(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్షకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.ఇందులో భాగంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి గాను ప్రవేశాలకు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని విద్యార్థిని,విద్యార్థులు సోమవారం నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.6 నుంచి 10 వ తరగతి వరకు అడ్మిషన్లు పొందెందుకు విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జనవరి 06 నుంచి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉన్నట్లు వారు తెలిపారు.ఏప్రిల్ 03 తేదీ నుంచి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవ చ్చని ,ఏప్రిల్ 13వ తేదీన ఉదయం 10 నుంచి 12 గంటలకు 6వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వారు తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి telanganams.cgg.gov.in వెబ్సైటును సంప్రదించాలని సూచించారు.

# త్రిలింగేశ్వర ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ

* ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



**నాగిరెడ్డిపేట్,జనవరి05(ప్రజాజ్యోతి):** మండలంలోని తాండూర్ గ్రామంలోని అతి పురాతన,మహిమాన్విత శైవక్షేత్రమైన త్రిలింగేశ్వర దేవాలయ ఆలయ కమిటీ రూపొందించిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్ను ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ శుభం కలగాలని ప్రాచీన దేవాలయం అయిన తాండూర్ త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధికి పూర్తి స్థాయిలో తన వంతు సహకారం అందిస్తానని మరుగున పడిన ఆలయ విశిష్టతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరింత అభివృద్ధి దిశగా ప్రణాళికలు రూపొందిస్తానని ఆలయ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,క్రమశిక్షణ కమిటీ సభ్యులు రాంచంద్ర రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రధానకార్యదర్శి దీవిటికిష్టయ్య,సీనియర్ నాయకుడు విక్రాంత్ రెడ్డి,ఆలయకమిటీ చైర్మన్ దత్తు,కమిటీ సభ్యులు,నాయకులు గోపాల్,సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి కృషి చేయాలి

* ఎంపీ సురేష్ షెట్కర్ కు వినతి



**రామారెడ్డి జనవరి 5 (ప్రజా జ్యోతి)** మండలానికి ఎంపీ నిధులను కేటాయించి మండలాభివృద్ధికి కృషి చేయాలని ఆదివారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గిరెడ్డి మహేందర్రెడ్డి, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సభ్యులు సురేష్ షెట్కర్ కు వినతి పత్రం అందజేశారు. ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు నారెడ్డి మహిపాల్ రెడ్డి, బండి పోచయ్య, సుద్దాల లింగం, టంకరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను పట్టించుకోలేదు

* ఇచ్చిన మాట ప్రకారం 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం
* ప్రజాపాలనతో ప్రజాస్వామ్య పునరుద్ధరణ
* కేసీఆర్ కుటుంబం జైలుకెళ్లడం ఖాయం
* విలేకరుల సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ బీసీలకు చేసింది శూన్యమని, బీసీ రిజర్వేషన్లను 27శాతానికి పరిమితం చేశారని, తాము ఇచ్చిన మాట ప్రకారం 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ఆదివారం రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత బీసీల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని, దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని విమర్శించారు. ప్రజలు అవినీతి పాలనను వద్దనుకొని కాంగ్రెస్ ను గెలిపించారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం బడ్జెట్ లో రూ.20వేల కోట్లు కేటాయించిందని, ఇళ్లు లేని వారందరికీ ఇళ్లిస్తామని పేర్కొన్నారు. అలాగే ఈనెల 26వ తేదీ నుంచి అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవ సాయేతర భూములకు రైతుబంధు ఇవ్వడంతో రూ.21వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయని భూపతి రెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం పంటలు పండే ఎన్ని ఎకరాలకైనా రైతుభరోసా ఎకరానికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. రైతు భరోసా రూ.15వేలకు బదులు రూ.12వేలు ఇవ్వడానికి కారణంగా కేసీఆర్ చేసిన అప్పులే కారణమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్, బీజేపీలకు లేదన్నారు. కౌలు రైతులకు సైతం ప్రయోజనం కలుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7లక్షల కోట్ల అప్పును మోపి వెళ్లిపోయినా తమ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తోందన్నారు. కేసీఆర్ ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు దుర్వినియోగం చేశారని, ఆయన కుటుంబ జైలుకెళ్లడం ఖాయమని భూపతిరెడ్డి అన్నారు. ప్రజల కోసం జైలుకెళ్తానని ప్రగల్భాలు పలికిన కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయమని తెలియడంతో స్టే తెచ్చుకున్నారని విమర్శించారు. బీజేపీ భారతీయ జూటా పార్టీ అని, పసుపు బోర్డు హామీ ఇప్పటికీ అతీగతీ లేదని విమర్శించారు. బీజేపీది రైతు వ్యతిరేక ప్రభుత్వమని, నల్ల చట్టాలను తీసుకొచ్చి ఆరు వేల మందిని పొట్టనపెట్టుకుందన్నారు. రైతు భరోసా వంటి పథకాన్ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలు చేస్తున్నారా? అని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు అగ్గు భోజన్న, ఎల్లయ్య, అదే ప్రవీణ్ కమార్ తదితరులన్నారు.

# సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి





* రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ
* కనిపించే దేవత సావిత్రి బాయి : బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** సావిత్రిబాయి పూలే ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు,మాజీ ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ అన్నారు. ఆదివారం బీసీ ఉపాధ్యాయ సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో మహిళ ఉపాధ్యాయులు,ఉద్యోగులకు పురస్కారాలు బీసీ టి యు జిల్లా అధ్యక్షులు వినోద్,ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 126 మంది ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ నీతు కిరణ్,డిఈఓ అశోక్,బిసిటియు రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ బీసీ కుల గణన చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,గత ప్రభుత్వంలో బీసీలకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని,సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించడం జరిగిందన్నారు. బీసీ గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం,కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు. ఉపాధ్యాయ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు.

**. . . బీసీ కులాల్లో పుట్టినందుకు మనం గర్వపడాలి : జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**

మహిళల అభ్యున్నతి కోసం సేవలందించిన కనిపించే దేవత సావిత్రి బాయి పూలే అనీ,మహిళలకు చదువు లేదని గుర్తించి ఆనాడు సావిత్రి బాయి పూలే కు ఒళ్ళో కూర్చోబెట్టుకుని అక్షరాలు దిద్దించిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. భర్త నుంచి విద్య నేర్చుకుని ఈనాడు ప్రతి మహిళ చదువుకునేలా స్ఫూర్తి నింపిన సేవ మూర్తి సావిత్రి బాయి పూలే అని గుర్తు చేశారు. గతంలో 80 శాతం బాలురు,20శాతం బాలికలు మాత్రమే చదువుకునే వారని,ప్రస్తుతం ఏ విద్యలో అయిన 60 శాతం బాలికలు 40 శాతం బాలురు ఉంటున్నారని,ఇలా మహిళలు ఈరోజు చదువుకుని అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది మహాత్మా జ్యోతి బాపులే సావిత్రి బాయి పూలే లే అన్నారు. మహిళా శక్తి బలం మహిళలకు పూర్తిగా తెలియదని అది తెలుస్కుంటే ప్రతి ఒక్కరు సావిత్రి బాయి పూలే లా గొప్ప వ్యక్తులు అవుతారని,మహిళలు తలుచుకుంటే ఇంటిని కాదు దేశాన్ని పాలించగలరని,ఉక్కు మహిళ ఇందిరా గాంధీ దేశానికి ప్రధానిగా సేవలు అందించారని,మాయావతి అతి పెద్ద రాష్ట్రం ఉత్తర ప్రదేశ్ కు రెండు సార్లు ముఖ్య మంత్రిగా పని చేశారని గుర్తు చేశారు. అవార్డులు బాధ్యతను పెంచుతాయని,అవార్డులు తీసుకున్న ప్రతి మహిళ సావిత్రి బాయి అడుగు జాడల్లో నడుస్తూ,మహిళ విద్య కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఇందూరు గడ్డ కళాకారులకు, కవులకు,యోధులకు పుట్టినిల్లు అని అన్నారు. ప్రతి ఒక్కరూ మీ కోసం జీవిస్తే ఇక్కడే నిలిచి పోతారని,సమాజం కోసం జీవిస్తే చరిత్రలో నిలిచి పోతారని అన్నారు. ఉద్యోగంలో చేరిన ఉద్యోగి,అదే ఉద్యోగంలో రిటైర్డు కావద్దు ఉన్నతంగా ఎదగాలని అన్నారు.సావిత్రి బాయి పూలే అవార్డు తీసుకున్న ప్రతి ఒకరు ఆమె సేవ,త్యాగం పది మందికి అర్థం అయ్యేలా వివరించాలన్నారు. బీసీలు అంటే బ్రిలియంట్ క్లాస్ అని ఎవ్వరూ బీసీలు అని నిరాశ పడోద్దని అన్నారు. నిజామాబాద్ లో పూలే నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలి. రెండు ఎకరాల స్థలం కేటాయించాలని అన్నారు. ముఖ్యమంత్రి తో మాట్లాడి పూలే విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు.

**రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ**

సావిత్రి బాయి పులే ఉత్తమ అపాద్యాయురాలు పురస్కారం అందుకోవడం అభినందనీయం అని అన్నారు. సావిత్రి బాయి పూలే పేరును స్మరించుకుంటున్నామంటే వారు చేసిన సేవలు ఆదర్శనీయం అన్నారు. వారి జీవిత చరిత్రను చూస్తే వారు సమాజానికీ ఎలాంటి సేవలు చేశారో అర్థం అవుతుందన్నారు. వివక్షత ఉన్న ఆ రోజుల్లో విద్య వల్లనే అన్ని సాధించుకోవచ్చని గుర్తించడం జరిగిందన్నారు. సర్వ రోగ నివారిణి అయిన విద్య ద్వారానే మహిళ సాధికారత లభిస్తుందని నమ్మి వారు కృషి చేశారన్నారు.విద్య తోనే ఎదైన సాధించ వచ్చని నమ్మిన గొప్ప శక్తి సావిత్రి బాయి పులే అని గుర్తు చేశారు. ఈనాటి మహిళలు చదువుకొని ఉద్యోగాలు సాధించారంటే పురస్కారాలు పొందుతు న్నారంటే సావిత్రిబాయి చేసిన కృషి కారణమన్నారు. సాయుధ పోరాటంలో పని చేసిన సాకలి ఐలమ్మ పేరు మీద యూనివర్శిటీ ఏర్పాటు చేసుకున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సాధికారత కోసం పనిచేస్తుందన్నారు. స్వశక్తి తో మహిళలు ఎదిగేలా స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేశామన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ ని కూడా ఏర్పాటు చేసుకున్నాం అన్నారు. మాజీ జడ్పీ చైర్మన్ విఠల్ రావు మాట్లాడుతూ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలుగా పని చేసి,పాఠశాలను ఏర్పాటుకు కృషి చేసిన ఘనత సావిత్రి బాయి పూలే దే అన్నారు. గత ప్రభుత్వం పులే 1007 గురుకులాలు ప్రారంభించి,ఒక్కో విద్యార్థికి 1.20 వేలు ఖర్చు చేసిన ఘనత కెసిఆర్ దే అన్నారు. నగర మేయర్ నీతూ కిరణ్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జయంతి రోజు మహిళ ఉపాధ్యాయ దినోత్సవం అధికారికంగా ప్రకటించడం సంతోషకరమన్నారు. బీసీ టియూ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా మహిళ ఉద్యోగులను, ఉపాధ్యాయులకు నమస్కారాలు అందజేయడం అభినందనీయం అన్నారు. భర్త ద్వారా చదువు నేర్చుకొని స్ఫూర్తిని నింపుడం వల్లనే ఈనాడు ఎందరో మహిళలు చదువు నేర్చుకుని ఉద్యోగాలు చేసేందుకు ముందుకు వస్తున్నారు అన్నారు. ఎన్నో కష్ట నష్టాలు వచ్చిన అందరి సహకారంతో 100 కు పైగా పాఠశాలలు స్థాపించి,సత్యశోధక్ పాఠశాలను నెలకొల్పడం గొప్ప విషయం అన్నారు. అనంతరం 120 మంది మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయినులు సావిత్రి బాయి పూలే పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ,కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్,కొట్టాల రామకృష్ణ,అసోసియేటడ్ అధ్యక్షులు మోహన్, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు,ప్రవీణ్ గౌడ్,యు. విజయ్ కుమార్,మహేందర్,సంజీవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,నుడా చైర్మన్ కేశవ వేణు,పి సి సి డిలీగేట్ శేఖర్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,నరాల సుధాకర్,కరిపె రవీందర్,రవి కుమార్,రెడ్ క్రాస్ చైర్మన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరవుల గిడ్డంగులను ప్రారంభించిన బోదన్ ఎమ్మెల్యే సూదర్శన్ రెడ్డి







* బినోల సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు గారి ఆద్యక్షతన నాళేశ్వర్,లింగాపూర్ గ్రామాల్లో ఏరువుల గిడ్డంగుల ప్రారంభోత్సవం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నవిపేట్ మండలం బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని నాళేశ్వర్, లింగాపూర్ గ్రామాల్లో నిర్మించిన 150 మేట్రిక్ టన్నుల ఎరువుల గిడ్డంగులను ఈ రోజు బోదన్ ఏమ్మేల్యే సుదర్శన్ రేడ్డి గారు ప్రారంబించడం జరిగింది,ఈ కార్యక్రమంలో సొసైటి ఆద్యక్షులు మగ్గరి హన్మండ్లు,ఉపాద్యక్షులు ఖాజా ఆశమెద్దిన్, పాలకవర్గ సభ్యులు విజయ్,ఆంజాగౌడ్,గంగాదర్,బాలు చందర్, రమణా రావు,నవిన్ రావు,ఊర్దు ఆకాడమి చైర్మన్ తహేర్ బిన్ హందన్, డిసియంఎస్ చైర్మన్ తార చంద్ నాయక్,గ్రంథాలయ చైర్మన్ రాజరేడ్డి,మార్కేట్ కమిటి ఉపాద్యక్షులు రాంచందర్, జిల్లా సహయ ఆదికారి శ్రీనివాస్, నవిపేట్ మండల ఆదికారులు సీఈవో రమేష్ ,రైతులు ఉన్నారు..
ఈ సందర్బంగా సొసైటి ఆద్యక్షులు మగ్గరి హన్మండ్లు గారు ఎమ్మేల్యే దృష్టికి తమ సంఘ పరిధిలో సాంకేతిక కారణాలతో నిలిచి పోయిన,రుణాలను,రేండు లక్షల పైన ఉన్నా లబ్ధిదారులకు వేంటనే రుణమాపి ఆయ్యేలా చూడాలని కోరడంతో సానుకులంగా స్పందంచి రుణ మాపి అయ్యేలా చుస్తానాని హమి ఇవ్వడం జరిగిందని,ఆనంతరం రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులను ఏమ్మేల్యే కోరడం జరిగిందన్నారు.



# 48 గంటల్లో సారంగాపూర్ హత్య కేసును చేదించిన సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్



**ప్రజాజ్యోతి,నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ నగర శివారులోని సారంగాపూర్ లో జరిగిన హత్య కేసును పోలీసులు చేదించారు. నిజామాబాద్ సౌత్ రూరల్ సిఐ సురేష్ కుమార్ ఆదివారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 1 వ తేది న రాత్రి సమయంలో సారంగాపూర్ గ్రామంలో దుబ్బాక సాయమ్మను అల్లుడు లక్ష్మణ్ ముందుగా లేస్ తో ఉరి వేసి స్పృహ తప్పిన ఆమెపై రోకలి బండతో కొట్టి హత్య చేశాడు. సాయమ్మ కూతురు ఫిర్యాదు చేయడంతో లక్ష్మణ్ పై అనుమానంతో రెండు రోజులుగా గాలించి ఆదివారం సారంగాపూర్ లో పట్టుకున్నట్లు తెలిపారు. 30కిపైగా దొంగతనాల కేసులున్న లక్ష్మణ్ పై అత్త సాయమ్మకు సదాభిప్రాయం లేదు. అతన్ని ఇంటికి రావొద్దని ఖరాఖండిగా చెప్పడంతో పాటు నీవు దొంగవని పలుమార్లు అనడంతో ఆమెను హత్య చేయాలని లక్ష్మణ్ నిర్ణయించుకున్నాడని సిఐ తెలిపారు. పథకం ప్రకారమే ఆమె ఒంటరిగా ఉంటున్న ఇంట్లోకి రాత్రివేళ ప్రవేశించి హత్య చేసి ఆమె బంగారు ఆభరణాలను దొంగలించుకపోయారని తెలిపారు. ఎక్కడా పోలీసులు గుర్తించకుండా ఆనవాళ్ళను చెరిపే ప్రయత్నం చేశారని తెలిపారు. లక్ష్మణ్ ను అరెస్టు చేసి బంగారు ఆభరణాలను రికవరి చేశామని, కేసును చేదించడంలో నిజామాబాద్ 6వ టౌన్ ఎస్సై, మోపాల్ ఎస్సై యాదగిరి గౌడ్ లు కష్టపడి పని చేశారని, వారికి ఏసీపీ అభినందించినట్లు సిఐ తెలిపారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**రెంజల్, జనవరి 05(ప్రజాజ్యోతి ):** ఆదివారం రోజున రెంజల్ మండల కేంద్రంలోని రెంజల్ శివారులో గల సొసైటీ గోదాం వెనకాల పేకాట ఆడుతున్నారని పక్క సమాచారం మేరకు ఎస్సై సాయన్న అక్కడకు చేరుకొని పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి నగదు 9400 రూపాయలు మరియు 52 పేక ముక్కలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయన్న తెలియజేసి, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

# పడకేసిన పారిశుద్యం... పట్టించుకోని అధికారులు



**నాగిరెడ్డిపేట్,జనవరి05(ప్రజాజ్యోతి):** పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. నిత్యం వీధులను పరిశుభ్రం చేయాల్సిన పారిశుధ్య సిబ్బంది, పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో పల్లెలు అపరిశుభ్రంగా మారుతున్నాయి నాగిరెడ్డిపేట్ మండలంలో మల్యూమ్మెద గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడంతో గ్రామంలో విధుల వెంట ఎక్కడికక్కడ మురికి నీటి నిల్వ ఉంటుందని గ్రామస్థులు తెలిపారు.గత ఐదు నెలలుగా డ్రైనేజిలో నీరు పారుదల కాక ఎక్కడ నీరు అక్కడే మురుగు నీరు నిలిచిపోయి అందులో గడ్డి మొలుస్తుందని మురికి నీటిని తొలిగించాలని పంచాయతీ కార్యదర్శికి ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోవటం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.మురికి నీరు అలానే ఉండటం వలన దోమల వృద్ధికి నిలయంగా మారుతోందని దీంతో కాల్వకు సమీపంలోని ఇళ్లలో నివసిస్తున్న పలువురు దుర్గంధంతో పాటు జ్వరాల బారిన పడుతున్నారని ఆ డ్రైనేజి నుంచి వచ్చే దుర్వాసను భరించలేక ముక్కు మూసుకొని జీవిస్తున్నామని ఈ మురికి నీటి దుర్వాసన,దోమల వ్యాప్తి వల్ల గ్రామస్థులు రోగాల బారిన పడుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజి సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

# స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో 'వైకుంఠ ఏకాదశి' ఉత్సవం

**ఉత్సవం పత్రిక ఆవిష్కరణ**



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** పుల్లూరు గ్రామం లోని బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో ఈ నెల్ల 10 న వైకుంఠ ఏకాదశి రోజున వైకుంఠ ఏకాదశి ఉత్సవం, ఉత్తర ద్వార దర్శన ఉత్సవం జరుగుతుందని దేవాలయం వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పొడిచేటి శ్రీనివాసా చారి, పుల్లూరు బండ దేవస్థాన కమిటీ చైర్మన్ పుల్లూరు కనకయ్య గౌడ్, గ్రామ నాయకులు కుమ్మరి రాములు, తాజా మాజీ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,కోడూరి శ్రీనివాస్, సుధాకర్ ముదిరాజ్, శ్రీకాంత్, బాలు తెలిపారు.. ఈ సందర్భంగా దేవాలయం వద్ద ఆదివారం కార్యక్రమ ఆహ్వాన పత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వంశపారంపర్య అర్చకులు కల్వకుంట్ల రంగాచార్య, దేవస్థాన కమిటీ చైర్మన్ పుల్లూరు కనకయ్య మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ శుక్రవారం పుల్లూరు లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవం వైభవంగా జరుగుతుందని తెలిపారు. పుష్య మాసంలో వచ్చే శుక్లపక్ష ఏకాదశి ఎంతో పవిత్రమైనదని తెలిపారు. శ్రీమహావిష్ణువును ముక్కోటి దేవతలు కోరిన మేరకు మహావిష్ణువు ఈ వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా ముక్కోటి దేవతలకు, సకల ప్రాణికోటికి దర్శనం ఇవ్వడానికి అంగీకరించి దర్శనం ఇచ్చిన పవిత్రమైన రోజుఅని తెలిపారు.వేద కాలం నుంచి మొదలుకొని వేల సంవత్సరాలుగా ఈ రోజున ముక్కోటి దేవతలు వివాహ విష్ణువును ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకుంటారు. కలియుగంలో ఆ రోజున భక్తులందరికీ కూడా ఉత్తర ద్వారం గుండా దర్శనం ఇవ్వడం జరుగుతోంది. అన్నారు భాగంగా శ్రీ వైష్ణవ సాంప్రదాయాన్ని ఆచరించే అన్ని దేవాలయాల్లో ఉత్తర ద్వారం గుండా భక్తులకు స్వామిని దర్శనం ఇప్పించడం జరుగుతోంది. అందులో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వేల సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలసిన పుల్లూరు బండ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవం జరుగుతోంది. ఈ రోజున ప్రాచీన దేవాలయమైన పుల్లూరు బండ దేవాలయ ఉత్తర ద్వారం గుండా లక్ష్మీ నరసింహ స్వామిని, కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా ఈనెల 10 వ తేదీన పుల్లూరు బండపై వైకుంఠ ఏకాదశి ఉత్సవం వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చే శుక్రవారం రోజున ఉదయం నాలుగు గంటలకు శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకము, అలంకరణ జరుగుతాయని తెలిపారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులను శావపై ఊరేగింపు నిర్వహించి ఉత్తర ద్వారం గుండా స్వామిని దేవాలయంలోకి తీసుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అటు పిమ్మట దేవాలయానికి వచ్చే భక్తులందరికీ ఉత్తర ద్వారం గుండా లక్ష్మీ నరసింహ స్వామిని, వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉదయం ఐదున్నరకు దర్శనాలు ప్రారంభమవుతాయని తెలిపారు. మహా పవిత్రమైన ఈ రోజున భక్తులు స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామిని, వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే తాము కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజున జరిగే ఉత్సవంలో, ఉత్తర ద్వార దర్శన మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

## క్రికెట్ ప్రారంభించిన ఎస్సై బాలకృష్ణ



**చిన్నకోడూర్ ,జనవరి 5 (ప్రజా జ్యోతి):** మండల పరిధి రామునిపట్ల గ్రామంలో జేరిపోతుల రంగయ్య జ్ఞాపకార్థం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై బాల కృష్ణ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు స్ఫూర్తిగా ఉంచడానికి సుబ్బనీయం. యువత కూడా ఆటపాటల్లోని అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు. ఎలాంటి కొట్లాడకుండా మనస్థాపం పెట్టుకోకుండా అందరూ కలిసిమెలిసి .క్రికెట్ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని సూచించారు.గెలుపొందిన వారికి ఫస్ట్ ,సెకండ్, థర్డ్ బహుమతులు అందజేయడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలోని తాజా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్ ,మాజీ అధ్యక్షులు బొల్లం సతీష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భానుచందర్, శివకుమార్, గణేష్, శిల్పరాజ్, మహేశ్, నరేష్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్వాల వెంకటేష్, కుటుంబ సభ్యులు లక్ష్మణ్ ,సూర్యప్రకాష్, జయప్రకాశ్ ,సత్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## లచ్చపేట మోడల్ స్కూల్లో ప్రవేశం కొరకు దరఖాస్తులకు ఆహ్వానం



**దుబ్బాక, 05 జనవరి, ప్రజా జ్యోతి** తెలంగాణ మోడల్ స్కూల్ - లచ్చపేటలో 2025- 26 సంవత్సరానికి గాను 6 నుండి 10 తరగతులలో ప్రవేశం పొందడానికి ఆన్లైన్లో ఈనెల 6వ తేదీ నుండి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్ బుచ్చిబాబు తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లకు, 7,8,9,10 తరగతులలో ఖాళీ అయిన సీట్లకు telanganams.cgg.gov.in ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవలన్నారు. ప్రవేశ పరీక్ష ఆధారంగానే అన్ని సీట్లు భర్తీ చేస్తామన్నారు.

## పి ఆర్ టి యు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**అల్లాదుర్గం జనవరి 05 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. పి ఆర్ టి యు నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి ధనుంజయ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు జనార్ధన్ ప్రధాన కార్యదర్శి రంజిత్ నాయక్, అల్లాదుర్గం, ముస్లాపూర్ ,గడిపెద్దాపూర్ ప్రధానోపాధ్యాయులు రవి కుమార్, రమేష్ ,నర్సింలు రాష్ట్ర బాధ్యులు కృష్ణయ్య సత్యనారాయణ, ఉపాధ్యాయులు నాగరాజు. నాగభూషణం. రాజు.హలీం.స్వప్న .నిర్మల. విద్యాసాగర్ .రాజేశ్వరరావు కృష్ణ వేణుమాధవ్. చంద్రశేఖర్. రామకృష్ణ.నామ్య, ఖదీర్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీఐఐసీలో తిరుమల వే బ్రిడ్జితో ఇబ్బందులు...

**- తిరుమల వే బ్రిడ్జి వద్ద లారీలు మరకుండా ఇబ్బందులకు గురవుతున్న వాహనాదారులు**

**మనోహరాబాద్, జనవరి 05 ( ప్రజా జ్యోతి)** నానోరాబాద్ మండలంలోని టీజీఐ ఐ సి పారిశ్రామిక వాడలో ప్రధాన కోడలి వద్ద తిరుమల వే బ్రిడ్జ్ ఏర్పాటు చేయగా అతి పెద్ద లారీలు రావడంతో ముప్పిరెడ్డిపల్లి కాల్లాకల్ ప్రధాన కూడలి వద్ద ఉన్న తిరుమల వే బ్రిడ్జ్ తో ఇబ్బందులు కలుగుతున్నాయని పలువురు వాహనదారు. నిత్యం వెబ్రిడ్జిపై బరువు జోక్ కాల్స్ ఏందిరా రేపు జోక్ పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఒరేయ్ విజ్జు నుంచి మల్లేటప్పుడు. వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వీరితోపాటు పాదాచార్లకు తప్పని తిప్పలని రేపు బ్రిడ్జిపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తిరుమల వే బ్రిడ్జ్ క్రమశిక్షణ మార్చుకొని తగినంత బరువుతో వచ్చిన లారీలాకే అనుమతి ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. వే బ్రిడ్జిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పలువురు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# నేను ప్రశ్నించే వ్యక్తిగా కాదు సమస్యలకు స్పందించే వ్యక్తిగా ఉంటా



**- ఎమ్మెల్సీ అభ్యర్థి మార్పడ్గ చేన్న కృష్ణ రెడ్డి**

**దుబ్బాక, 05 జనవరి, ప్రజా జ్యోతి** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉస్మానియా యూనివర్సిటీ మ్యాథ్స్ ప్రొఫెసర్ మార్పడగా చేన్న కృష్ణారెడ్డి ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాదు,ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో నిలుస్తున్న సందర్భంగా తెలంగాణ యువశక్తి ఆధ్వర్యంలో స్వగ్రామమైన రామక్కపేటలోని మున్నూరు కాపు సంఘంలో గ్రామంలోని కుల పెద్దలు, యువజన సంఘాలు, పట్టభద్రులతో కలిసి ఆశీర్వాద సభను ఏర్పాటు చేశారు. పుట్టిన ఊరు మన పుట్టిన నెల రామక్కపేట కాబట్టి రామక్కపేట అంటే గ్రామం ఎంతో అభిమానం ఉన్నది మొదటగా మన గ్రామంలోనే ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉంటున్నా మీ ద్వారా ప్రచారం చేసి ఆశీర్వాదముతో తప్పకుండా గెలుస్తున్న ఇదే మన గ్రామంలో విజయోత్సవ సభను నిర్వహించుకుందామని దీమా వ్యక్తం చేశారు. నేను ప్రశ్నించే వ్యక్తిగా కాదు సమస్యలకు స్పందించే వ్యక్తిగా ఉంటానని అన్నారు. ప్రభుత్వ పాలనపరంగా సంక్షేమ అభివృద్ధి పరంగా మీకు తోడుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు,తెలంగాణ యువశక్తి టీం సభ్యులు, రామక్కపేట గ్రామ పెద్దలు యువకులు,వివిధ కుల సంఘాల నాయకులు వివిధ యువజన సంఘాలు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల కార్మికులకు వేతనల్లేక విల విల

*** నెలల తరబడి వేతనాలందక అవస్థలు**




**జహీరాబాద్, జనవరి 04(ప్రజాజ్యోతిన్యూస్)** ఝరాసంగం తెల్లవారక ముందే ఊరూరా తిరుగుతూ.. చెత్తబండి వచ్చిందమ్మా..? చెత్తను బండి కెయ్యండమ్మా.. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వండమ్మ అంటూ.. పల్లెల్లో పేరుకు పోయిన అపరిశుభ్రతను తొలగిస్తూ పల్లెల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరుస్తున్న గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నెల నెల వేతనాలు అందక వేదనకు గురవుతున్నారు. చాలీ చాలని వేతనాలతో సంవత్సరాల తరబడి సఫాయి కార్మికులుగా సేవలందిస్తున్న వేతనాలు అందకపోవడంతో అవస్థలు పడుతున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో కొన్ని మాసాలుగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. గ్రామ పంచాయతీలకు వేధిస్తున్న నిధుల కొరత పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు శాపంగా మారింది.

**కార్యదర్శులకు.. సవాలుగా మారిన ప్రత్యేక అధికారుల పాలన**

సర్పంచుల పదవీకాలం ముగియడంతో క్రమ పంచాయతీల పాలన..ప్రత్యేక అధికారులతో కొనసాగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పంచాయతీ లకు నిధుల రాక నిలిచిపోవడం, అర కొరగా పన్నుల వసూళ్లు, రిజిస్ట్రేషన్ ల ద్వారా వస్తున్న అరకొర పన్నులతో గ్రామ పంచాయతీలను నెట్టుకు వస్తున్నారు. మండలంలోని పలు గ్రామ పంచాయతీ పరిధిలో పరిశ్రమలు, చిన్నపాటి పరిశ్రమల ద్వారా మొక్కుబడిగా పన్నులను వసూళ్లు చేయడం, కొందరు అధికారులు చేతివాటాన్ని ప్రదర్శించడం గ్రామ పంచాయతీల నిర్వహణ సమస్య గా మారింది.

**రాష్ట్రంలోనే అతిపెద్ద మండలం ఝరాసంగం**

తెలంగాణ రాష్ట్రంలోనే 39 గ్రామ పంచాయతీలు, మరో ఐదు మధిర గ్రామాలతో ఝరాసంగం మండలం అతిపెద్దది. మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా దాదాపు 140 గురు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రమైన ఝరాసంగం, మేధ పల్లి తుమ్మలపల్లి కంబాలపల్లి కుప్ప నగర్ ఎల్గోయి నర్సాపూర్ కృష్ణాపూర్ మచునూర్ తదితర గ్రామాల్లో దాదాపు 3000 / 3500 కు పైగా జనాభా గలదు. ఝరాసంగం ( సోమవారము ), మచునూర్ ( ఆదివారం )లో వారాంతపు కూరగాయల సంత జరగనుంది. జనాభా అధికంగా ఉన్న గ్రామాల్లో పూర్తిస్థాయిలో పారిశుద్ధ కార్మికులు లేకపోవడంతో ఉన్న అరకొర పరిశుద్ధ కార్మికులతోనే నెట్టు కొస్తున్నారు. దశాబ్దాలు, సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వ హిస్తున్న కార్మికులకు ప్రతినెల ఇచ్చే చాలీ చాలని వేతనాలు రూ:8500 / 9500 సైతం సకాలంలో అందక పోవడంతో అవస్థలు పడుతున్నారు. పండగలు, పర్వదినాలకు సైతం వేతనాలు అందడం లేదని వాపోతున్నారు. కుటుంబ పోషణ పెను భారంగా మారిందని, అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నామని, ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించి.. పంచాయతీ పారిశుధ్య కార్మికులకు.. వేతన.. వేదనలు తీర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం...



**- ఉద్యమకారుడు శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సమ్మేళనం**

**మనోహరాబాద్, జనవరి 05 (ప్రజాజ్యోతి)** మనోహరాబాద్ మండలంలోని బి ఆర్ ఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం, హిమాంపూర్ గ్రామ శివారులో ఓ ఫామ్ హౌస్ లో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని విధి విధానాలపై చర్చించారు. వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కష్టపడి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని ఆత్మీయ సమ్మేళనంలో చర్చనీయాంశంగా మారింది. ఉద్యమ కారునిగా పనిచేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు శేఖర్ గౌడ్, మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలు తప్ప ఏమి నెరవేర్చలేదంటూ కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. రైతు భరోసా ఏమైంది రైతు రుణమాఫీ కొంతమందికి ఎలా వస్తుంది సంక్రాంతికి రైతు భరోసా అని పేరు చెప్పి రైతులను మభ్యపెడుతున్నాడని శేఖర్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం విధి విధానాలు మార్చుకోవాలని ఆత్మీయ సమ్మేళనంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి నరేష్, మాజీ తాజా సర్పంచ్ పంజా లక్ష్మీ బిక్షపతి, నాగభూషణం, మనోహరాబాద్ ఎంపీటీసీ పొట్టల లత వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థుల ప్రభంజనం




**దుబ్బాక, 05,జనవరి, ప్రజా జ్యోతి** రాష్ట్రస్థాయి ఇంటర్ డోజో కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు 14 బంగారు పథకాలు సాధించారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు , అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. రెంజుకి షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆదివారం మెదక్ జీ కే ఆర్ గార్డెన్ లో రాష్ట్ర సాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 1500 మంది విద్యార్థులు పాల్గొనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం లచ్చ పేట మోడల్ స్కూల్ ఐశ్వర్య, వర్షిని, విహాన్. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లక్షిత, అర్చన . ఎంపీపీ ఎస్ స్కూల్ చరణ్, భవ్య శ్రీ, అక్షిత, అక్షయ. సరస్వతి గ్లోబల్ స్కూల్ రిషిక్, భరద్వాజ్. గాయత్రి వివేకానంద విద్యాలయం మనస్విన్ మాస్టర్ మైండ్ స్కూల్ హర్షవర్ధన్. ఋషి విద్యాలయం శ్రేయన్ష్ బంగారు పథకాలు సాధించారు. బంగారం పతకాలు సాధించిన విద్యార్థులను అలానే కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ నీ రెంజుకీ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు మా స్టర్ నగేష్, ప్రతాప్ సింగ్, అశోక్, నవీన్ కుమార్, హరి అభినందించారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన కత్తి కార్తీక గౌడ్



**అక్బర్ పేట భూంపల్లి, 05 జనవరి,ప్రజా జ్యోతి:** అక్బర్ పేట్ భూంపల్లి మండలంఎనగుర్తి గ్రామంలో మాజీ ఎంపీటీసీ కమటం లక్ష్మీనారాయణ కుమారుడు యాదగిరి (42) కొద్ది రోజుల క్రితం పొలంలో కరెంట్ స్టాక్ తగిలి మరణించడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారినీ పరామర్శించడం జరిగింది.అనంతరం పలువురు బాధిత కుటుంబాలను పరామర్శినచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, అనిల్ గౌడ్,రైతు సమన్యాయకర్త కమిటీ అధ్యక్షుడు .లక్ష్మణ్,తిరుమల గౌడ్,రాజు,ప్రవీణ్ సేటు,చందు, మహేందర్ గౌడ్,కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా కోకో క్రీడా సంఘాలకు ఆహ్వానం

**సిద్దిపేట ప్రజాజ్యోతి:** ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన రిజిస్ట్రేషన్ చేసుకున్న కోకో క్రీడా సంఘాలు అసోసియేషన్లు కోకో క్లబ్బులకు ఉమ్మడి మెదక్ జిల్లా కోకో అసోసియేషన్ ఆహ్వానం పలుకుతుందని అడహక్ కమిటీ కన్వీనర్ మహేందర్ రావు తెలిపారు ఈనెల ఏడవ తేదీ లోపు సంగారెడ్డి మెదక్ సిద్దిపేట జిల్లా పరిధిలోని గ్రామీణ మండల పట్టణ జిల్లా అసోసియేషన్స్ కోకో క్లబ్బు దరఖాస్తు చేసుకోవాలని కోరారు మరిన్ని పూర్తి వివరాల కోసం ఉమ్మడి జిల్లా అడహక్ కమిటీ సభ్యులు నాగరాజు 9866546563 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

## కేటీఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేతలు



**మర్కూక్ జనవరి 05(ప్రజాజ్యోతి)** మర్కూక్ మండలంలో బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్, సీనియర్ నాయకుడు రాజేశ్వరరావు, మర్కూక్ మాజీ సర్పంచ్ భాస్కర్, ధర్మారం మాజీ సర్పంచ్ పిట్టల రాజు ముదిరాజ్, నాయకులు కృష్ణలుబోయిని మురళి ఆదివారం మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి కేటీఆర్ ను హైదరాబాదులో కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాన్సువాడ వేదాంత్ మౌర్య



**అల్లాదుర్గం జనవరి 05 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (ssf) రాష్ట్ర అధ్యక్షుడు గా బాన్సువాడ వేదాంత్ మౌర్య ఎన్నికయ్యారు. నూతన రాష్ట్ర కమిటీని భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యుడు రవి అధ్యక్షతన ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్లింగంపల్లి హైదరాబాదులో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాన్సువాడ వేదాంత్ మౌర్య . గత 12 సంవత్సరాలుగా నిరంతరం ప్రజలలో ఉన్నటువంటి మూడవిశ్వాసాలు, మూఢనమ్మకాలు, అసమానతలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చేస్తున్న సేవల ఫలితంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నికవ్వడం సంతోషకరమని అన్నారు.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం నెలకొల్పుతు, మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ ఎందరో మహానుభావులు కలలు కన్నా బావి భారతదేశం కోసం కృషి చేస్తున్న ( ఎస్ ఎస్ ఎఫ్)ఒకటని రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం. బాధ్యత మరింతగా పెంచిందని నాపై విశ్వాసంతో ఇచ్చిన ఈ బాధ్యతను తూచా తప్పకుండా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నీతి నిజాయితీగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

# కోరుట్లలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం

కోరుట్ల జనవరి 5 ప్రజాజ్యోతి ప్రతినిధి

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా అవార్డు గ్రహీత



ప్రాణదాత కటుకం గణేష్ కు కోరుట్లకు చెందిన అడ్లగట్ల గంగాధర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతంలో ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 17 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, ఫంక్షన్ హాల్ యజమాని కటుకం జగదీశ్వర్, అబాకస్ శిక్షకులు అడ్లగట్ల గంగాధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల గ్రంథాలయంలో విద్యార్థులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి మదనం గంగాధర్

జగిత్యాల,జనవరి 5, ప్రజా జ్యోతి

జగిత్యాల పట్టణంలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థి విద్యార్థినిలకు పలు సూచనలు చేసిన కరీంనగర్-మెదక్- నిజామాబాద్- అదిలాబాద్ పట్టభద్రుల ఎంఎల్ సి అభ్యర్థి మదనం గంగాధర్ డి.ఎస్.పి (వి ఆర్ ఎస్) జగిత్యాల పట్టణంలోని గ్రంథాలయమును సందర్శించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో తెలియజేసారు.తను చిన్ననాటి నుండి తినడానికి తిండిలేక ఉండడానికి ఇల్లులేక బాల్యములో జరిగిన సంఘటనలు గుర్తు చేసారు.విద్య వినయేనవర్ధతే సృజనత్మాకత ఉండాలి, అలా ఉంటే ఏదైనా సాధిస్తారు అని చెప్పారు. అలాగే తనకు చట్ట సభలలో అవకాశమివ్వాలని కోరారు.మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని గుర్తు చేయడం జరిగింది.విరి వెంట విద్యవేత్తలు, విధాత హాస్పిటల్ మేనేజ్మెంట్ నామ్ శంకర్,శనిగరపు.మహేష్, కళ్లెం లక్ష్మణ్, దేవరాజం , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపి, రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, జనవరి 5,ప్రజా జ్యోతి

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యం లో జగిత్యాల






నియోజకవర్గనికి చెందిన నిరుపేదలు 15 మంది కి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత కంటి అద్దాలు మందులు పంపిణి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో డా.విజయ్,మాజీ సర్పంచ్ రమణ రావు,ఆసుపత్రి సిబ్బంది,నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

### మాజి కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి,అంజన్ కుమార్

కరీంనగర్ టౌన్,జనవరి 05,ప్రజాజ్యోతి,

సమిష్టిగా ఆదర్శనగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలనిమాజి కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి-అంజన్ కుమార్ అన్నారు,కరీంనగర్ లోని ఆదర్శనగర్ కాలనీకి నూతనంగా ఎన్నికైన



కార్యవర్గాన్ని ఆదివారం మాజి కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి-అంజన్ కుమార్ అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు.కాలనీలో అన్ని పండుగలను మతసామరస్యంగా జరుపుకొని ఆదర్శనగర్ ఆదర్శంగా నిలువాలన్నారు,స్వచ్ఛకాలనీ,పచ్చదనం సహా పలు అంశాలలో ప్రజలను భాగస్వాములు చేస్తూ ముందుకు సాగాలని కోరారు,ఈకార్యక్రమంలో నూతన అధ్యక్షులు వై. సత్తయ్య,ప్రధాన కార్యదర్శి కాసర్ల ప్రభాకర్,కోశాధికారి బి.గంగాధర్,గౌరవ అధ్యక్షుడు యు.రామస్వామి,కోవెలశర్మ ,యూత్ ఆర్గనైజర్ దేవ జగదీశ్,సభాధ్యక్షులుగా మధుసూధన్,కాలనీ కమిటి సభ్యులు రాజయ్య,ఉస్మాన్,రాజేష్ నాత, దేవ మల్లయ్య,గందం వెంకన్న,రియాజ్,మద్ది సంపత్,మదన్, బొల్లం రామచంద్రం,గంటల క్షినారాయణ,నరేందర్ రెడ్డి,డా.రవి,అభిషేక్, శ్రీధర్,పురుషోత్తం, హరి ఇతర కాలని సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

**పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే సత్యం**

**భారీ ఎత్తున రక్తదానం చేసిన యువకులు**

**జగిత్యాల జిల్లా నుండి కాక ఇతర జిల్లా నుండి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు**

**జగిత్యాల లో భారీగా వెలసిన ఫ్లెక్సీలు**

**భారీ ర్యాలీ , 5000 మందికి పైననే అన్నదానం**

**ప్రజా సేవకుడుఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో జనవరి 05 ప్రజా జ్యోతి:

ప్రజా సేవకుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అని ప్రభుత్వ విప్ వడ్లూరు లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.. పట్టబద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్లో వారిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామి వారి ప్రసాదం శేష వస్త్రం స్వామి వారి చిత్ర పటాన్ని వారికి అందజేశారు.అనంతరం జన్మదిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా భారీ సంఖ్యలో యువకులు కార్యకర్తలు రక్తదానం చేశారు రక్తధాతలకు ప్రశంస పత్రాలను అందజేశారు.ఎమ్మెల్యే లక్ష్మి కుమార్ మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు పట్టబద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ధర్మపురి శ్రీ లక్ష్మీ






నరసింహా స్వామి వారి కృప కటాక్షాలు వారి పైన ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ప్రజాసేవ పరమావధిగా పనిచేశాడని పదవిలో ఉన్న లేకపోయినా ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ వారి సేవకే అంకితమయ్యాడు తప్ప పదవుల కోసం ఏనాడు ప్రయాస పడలేదని పేర్కొన్నారు. ఇలాంటి నాయకులను మనం జీవితంలో ఎక్కడ ఎప్పుడూ చూడలేమని ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలే తెలుసుకుంటూ ఎంత దూరం ఏ ప్రాంతం వెళ్లిన వెంటనే జగిత్యాల చేరుకొని నియోజకవర్గ ప్రజలు మంచి చెడులు చూసుకోవడం తప్ప వేరే ఆలోచన ఉండదని అందులో భాగంగా అభివృద్ధిలో తనకంటూ ప్రత్యేక స్థానం ఉన్నదని జేఎన్టీయూ కాలేజీ మొదలుకొని నా సెంటర్ మహిళా డిగ్రీ కళాశాల పొలాస వ్యవసాయ కళాశాల పశువుల దావకాన తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని చెప్పుకుంటూ పోతే సమయం సరిపోదని పేర్కొన్నారు ఇలాంటి జన్మదినాలు మరెన్నో చేసుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా నుండి కాక ఇతర జిల్లా నుండి అనేకమంది ప్రజలు నాయకులు కార్యకర్తలు మహిళలు ఉద్యోగులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కలిసి శాలువాతో సన్మానం చేసి పూలబోకి అందజేసే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రజా సేవ కి అంకితమై పార్టీలకు అతీతంగా ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని ఎప్పుడు ఎవరిని భేదాభిప్రాయాలు లేకుండా అభివృద్ధితోపాటు సహాయ సహకారాలు అందించడమే తన గుణమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జగిత్యాల నియోజకవర్గంలోని సర్పంచులు ఎంపీపీలు జడ్పిటిసిలు ఎంపీటీసీలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిళలు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రక్తదానం అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించగా 5000 మంది అన్నదానం కార్యక్రమంలో పాల్గొని జీవన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ పొలాస నందయ్య బండ శంకర్ పొలాస మాజీ సర్పంచ్ రాజేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి గాజుల రాజేందర్ దుర్గయ్య, కమటాల శ్రీనివాస్ రేపల్లె కృష్ణ రమేష్ రావు ఉప్పల అశోక్ కుమార్ మహిపాల్ స్వామి రెడ్డి రాజేష్ , కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# లంబాడిపల్లెలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు...

**బహుమతులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్..**

చిగురుమామిడి జనవరి 05(ప్రజాజ్యోతి)

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ పోటీల్లో మహిళలు 13మంది పోటీలో పాల్గొని సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటారు. మహిళలు వేసిన ముగ్గులు గ్రామస్తులు ఎంతగానో ఆకట్టుకొని ఆలోచింపజేశాయి.ఇందులో మొదటి బహుమతి వేముల రోజా,రెండవ బహుమతి కయ్య మౌనిక,మూడో బహుమతి ఆది పూజిత,నాలుగో బహుమతి ఎనగందుల అక్షిత,ఐదవ బహుమతి కయ్యం శ్రీనిక బహుమతులను గెలుచుకున్నారు.గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు గడ్డం శ్రీలత,వివోఏ వడియాల కవిత,మహిళలు గంజి మనవ్వ, వేముల పద్మ,చెందబోయిన మంజుల,నాయకపు హేమ, కొక్కుల మమత,దాసరి పూజ, ఆది మంజుల తదితరులు పాల్గొన్నారు.ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారందరికీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చందబోయిన సంపత్ యాదవ్ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయుడు ముద్రకోల మురళి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్,పాలకేదనం చైర్మన్ ఐరెడ్డి అనంతరెడ్డి,ఐరెడ్డి రాజిరెడ్డి, చందబోయిన రాజు,హనుమన్ల కనకారెడ్డి,చందబోయిన పరశు రాములు యాదవ్,చందబోయిన రాజు వేముల సత్యనారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ బందారిపల్లి రాజు పాల్గొన్నారు.



## మృతి చెందిన తోటి కార్మికునికి చేయుతనదించిన ఆర్టీసీ సిబ్బంది

జగిత్యాల ,జనవరి 5, ప్రజా జ్యోతి:

జగిత్యాల ఆర్టీసి డిపోలో పని చేస్తున్న సంపత్ అనే కండక్టర్ మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ఆదుకోవడానికి డిపోలోని తోటి ఉద్యోగులు కలిసి సేకరించిన మొత్తం



రూపాయలు 94, 600 నుండి 28, 000 రూపాయల నగదు, 6 నెలలకు ఇంటికి సరిపడా నిత్యావసర సరుకులు మరియు 50 వేలు రూపాయలను బాండ్ రూపకంగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు మధుకర్, రాజ్ కుమార్, భీమరాజం,బొజ్జ లక్ష్మీ నర్సయ్య,అరూన్ కూమార్, జి. రాజ్ కుమార్, భిక్షపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాపురాలు దిద్దుతున్న ఖాకీలు

**కౌన్సెలింగ్‌తో తిరిగి ఒక్కటవుతున్న దంపతులు**

**కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ పై ప్రశంసలు**

**గొడవలతో ఆ ఠాణకెళ్తే.. తిరిగి కలిసే వస్తున్నారు**

**గతేడాది 1145 కుటుంబాలను కలిపిన పోలీసులు**

కరీంనగర్ క్రైం,జనవరి 05,ప్రజాజ్యోతి,

పెళ్లి అనేది ఒక అద్భుతమైన బంధం.మూడు ముళ్లతో వందేళ్లు కలిసి బ్రతికె అద్భుతమైన ఘట్టం.అందుకే ఈ బంధానికి అందరు విలువ ఇస్తారు,నిండు నూరేళ్లు అన్యోన్యంగా కలిసి జీవించాల్సిన జంటలు చిన్న చిన్న కారణాలతో మూడుముళ్ల బంధాన్ని తెంచుకుంటున్నారు.కలిసి బతికేందుకు ససేమిరా అంటున్నారు.ఇలా ఒక్కరు ఇద్దరు కాదు వందల జంటలు ఈ బాట పడుతున్నాయి.ఈ క్రమంలో పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కుతున్న పలు జంటలకు పోలీసులు కౌన్సె లింగ్ ఇస్తున్నారు.ఇద్దరి మధ్య సయోధ్య కుదిరించి కాపురాలను నిలబెడుతున్నారు.కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ లో భార్యాభర్తలు గొడవలు పడి విడాకులు తీసుకునే వరకు వెళ్లినా.. తిరిగి భార్య భర్తలు కలిసి పోయి వచ్చేలా కరీంనగర్ మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.శ్రీలత కౌన్సిలింగ్ ఇచ్చి చక్కగా కలిసి పోయి సంసారం సాగేలా సయోధ్య చేస్తున్నారు.కరీంనగర్ మహిళ పోలీస్ స్టేషన్ లో 2024 సంవత్సరంలో మొత్తం 1258 ఫిర్యాదులు రాగా అందులో 113 కేసులను మాత్రమే ఫైల్ చేశారు,కౌన్సిలింగ్ ద్వారా 1145 కుటుంబాలకు కొత్త జీవితాలను అందించారు.

**టెక్నాలజీ వేగంగా పెరుగడమే కారణం**

టెక్నాలజీ అత్యంత వేగంగా పెరుగుతుండటంతో ఉద్యోగాల పేరిట దూరదూర ప్రాంతాలకు వెళ్ళుతున్నారు.దీంతో ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోతున్నాయి.భార్యాభర్తల మధ్య




అహం,అపార్థం,అనుమానాలు ఒకరిపై ఒకరికి అపనమ్మకాలతో విభేదాలు వస్తున్నాయి. నాలుగు గోడల మధ్య సర్దుకుపోవాల్సిన బంధాలు చాలావరకు రోడ్డున పడుతున్నాయి. చిన్న సమస్య కూడా చివరికి పెద్ద గాలివానలా మారుతోంది.భార్య భర్తల మధ్య అగాధం పెరిగి చివరికి విడిపోయేందుకు సిద్ధమై పోలీసుస్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు.

**పెద్దలు కుదిర్చిన సంబంధంమైనా కూలిపోతున్నాయి**

ప్రేమ పెళ్లి అయినా పెద్దలు కుదిర్చిన సంబంధంమైనా పెళ్లైనా ఏదైనా సంవత్సరం లోపే కాపురాలు కూలిపోతున్నాయి.చిన్న చిన్న కారణాలకే పెళ్లిల్లు పెటాకులవుతున్నాయి. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ ల వాడకం పెరిగిన తరువాత విడాకుల సంఖ్య పెరుగుతోంది. క్షణికావేశంలో భార్య భర్తలు విడిపోతున్నారు. ఎంతప్రయత్నించినా కలిసి ఉండం అంటున్నారు. జీవితాంతం ఒకరికి ఒకరు తోడు ఉండాలని కోరుకుంటూ ఒక్కటవుతారు.పెళ్లి చేసుకునే సమయంలో ఎన్నో ప్రమాణాలు చేసుకుంటారు. జీవితాంతం ఒకరికి ఒకరు కష్టాల్లో, సుఖాల్లో తోడుగా నిలుస్తామని వాగ్దానాలు చేస్తారు.అయితే ఇదంతా మూన్నాళ్ళ ముచ్చటే అవుతోంది.ఈ రోజుల్లో 40 శాతానికి పైగా పెళ్ళిల్లు పెటాకులవుతున్నాయి. పెళ్లైన ఒకటి, రెండేళ్లకే కాపారాలను కూల్చేసుకుంటున్నారు. అది కూడా చిన్న చిన్న కారణాలకు కూడా విడిపోవడమే బెటర్ అనుకుంటున్నారు.ముఖ్యంగాహో సోషల్ మీడియా,స్మార్ట్ ఫోన్లు పెరగడంతో భార్య భర్తల మధ్య అనుబంధాలు దూరమై అనుమానాలు పెరుగుతున్నాయి.ఈ కారణంతోనే అనేక జంటలు విడిపోతున్నాయి.

**ఫ్యామిలీ కౌన్సెలింగ్ సత్ఫలితాలిస్తున్నది మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.శ్రీలత**

మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫ్యామిలీ కౌన్సెలింగ్ సత్ఫలితాలిస్తున్నది.సమస్య పరిషారం కొరకు పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వేర్వేరుగా కౌన్సెలింగ్ ఇస్తున్నాము.చిన్నచిన్న విషయాలకే భార్యాభర్తల మధ్య తలెత్తుతున్న విభేదాల వల్ల వారిమధ్య దూరం పెరుగుతోంది.ఇద్దరి మధ్య క్షమాగుణం, సర్దుకుపోయే మనస్తత్వం ఉంటే వారి జీవితం సాఫీగా సాగుతుంది.అవగాహన లోపంతో మూడుముళ్ల బంధాలు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి.ప్రస్తుతం పెళ్లయిన సంవత్సరంలోనే కేసులు,విడాకుల కోసం పోలీసుస్టేషన్లకు రావడం బాధాకరం,పోలీస్



కమిషనర్ అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు మహిళా పోలీసుస్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం.మాతో పాటు పెద్ద మనుషుల సమక్షంలో భార్యభర్తలను కలుపుతున్నాం.రకరకాల ఫిర్యాదులు వస్తున్నాయి.వీటిలో ఎక్కువగా ప్రేమ పెళ్లిళ్లు,వివాహేతర సంబంధాలు,అనుమానం లాంటి కేసులు ఎక్కువగా ఉన్నాయి.వీరికి కూడా కౌన్సెలింగ్ ద్వారా అవగాహన కల్పించి భార్యాభర్తలను కలుపుతున్నాం.తరువాత కూడా ఆ దంపతులు ఎలా ఉండేది పరిశీలిస్తున్నాం.

# స్కై లైన్ విలేఖరి యనమల కిషోర్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం/ జనవరి 5, (ప్రజా జ్యోతి) : అశ్వాపురం మండలంలో విలేఖరిగా బాధ్యతలు చేపట్టి తనదైన శైలిలో సమాచారాన్ని సేకరించి ప్రజల దృష్టికి తీసుకెళ్లి ప్రజలలో అమూల్యమైన స్పందన పొందిన వ్యక్తి



యనమల కిషోర్ రెడ్డి గత కొంతకాలంగా ఆరోగ్య పరిస్థితి బాగుండకపోవడంతో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విలేఖరి పరిస్థితి తెలుసుకొని ఆయన ఇంటికి చేరుకొని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మండల అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకులు రమేష్ బాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భోగసుగా మారిన సన్న రకం ధాన్యం బోనస్

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మర్ల

టేకులపల్లి/జనవరి 05,( ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సన్న రకం వరి ధాన్యాన్ని కి బోనస్ బోగస్ గా మారింది అని బిఆర్ఎస్ టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర దాటిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేపట్టలేదని ఆయన విమర్శించారు. క్యాబినెట్ మంత్రుల మాటలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. తెలంగాణలోని ప్రతి మహిళల కు నెలకి 2500 రూపాయలు చెల్లిస్తామని హామీని మర్చిపోయారని ఆయన ఆరోపించారు. ఆసరా పింఛన్ల పెంపు జరగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, ఉద్యమాలు చేసి ఇచ్చిన హామీలను ప్రతిపక్ష హోదాలో ప్రజలకు అందే విధంగా చేస్తామని ఆయన ఆరోపించారు.



# ఎమ్మెల్యే కూనంనేని చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సిపి ఐ నాయకులు

కొత్తగూడెం/జనవరి 5, ( ప్రజాజ్యోతి) : భద్రాద్రి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి ఎస్.కె .సాబీర్ పాషా ఆదేశాల మేరకు 22 వ వార్డు యాకూబ్ పాషా ఆధ్వర్యంలోఆదివారం కొత్తగూడెం మున్సిపాలిటీనీ కార్పొరేషన్ చేయించినందుకు



శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్ , వార్డు సెక్రటరీ ఎండి ఇర్ఫాన్ అలీ, వార్డ్ మహిళా సంఘ నెంబర్ షమీం, అజ్జు ,అక్రమ్ పాషా అబ్దుల్ సలాం, మురాద్ భాయ్. జహీర్, సబుధర్ భాయ్, మహబూబ్, అంతరపు కృష్ణ, మహిళా కార్యకర్తలు వార్డు పెద్దలు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ పరిష్కరించకపోతే స్వయంగా రంగంలోకి దిగుతా

**సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్**

కొత్తగూడెం / జనవరి 5, ( ప్రజాజ్యోతి) : సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని, మరణించిన కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజ్ కల్పించాలని, పి టి ఏ లకు 12 నెలల



వేతనం అందించాలని, రియల్ విధానాన్ని పూర్తిగా ఎత్తేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ఈ సమ్మె చాలా న్యాయమైనదని సంజీవ నాయక్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మీరు అధికారంలోకి రాకముందు స్వయంగా మీరే వీరి సమ్మె శిబిరం వద్దకు విచ్చేసి ఇచ్చినటువంటి హామీని మర్చిపోతే మరి మీ స్థాయి వ్యక్తులు మర్చిపోతే ఇంకా కింది స్థాయి వాళ్ళు మాట తప్పడంలో తప్పేముందని ఈ సమాజానికి మీరు ఎలాంటి సూచనలు చేయదలుచుకున్నారని సందర్భంగా ప్రశ్నించారు. కేవలం ఓట్లు దండుకోవడమే పనిగా పెట్టుకుని ప్రజల వద్దకు వెళ్లి లేనిపోని అబద్ధాలు చెప్పి ఆశలు కల్పించి అధికారంలోకి రావడమే పనిగా పెట్టుకోకూడదని అధికారంలో వచ్చిన తర్వాత వారి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత కూడా మీ పైన ఉందని గుర్తించాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే సంజీవ నాయక్ ప్రత్యక్షంగా రంగంలోకి దిగుతాడని ఉద్యోగుల సమస్యలు సాధించేవరకు వెనక్కి తిరగని ఈ సందర్భంగా ఉద్యోగులకు హామీ ఇచ్చారు. సమగ్ర శిక్ష విద్యకు ఇప్పటికే అన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతు నిత్యాయని అయినప్పటికీ కొన్ని ఉపాధ్యాయ సంఘాల నుండి ఉపాధ్యాయులను పనులకు పంపడం ఏమాత్రం సమంజసం కాదని రేపు మీకు ఈ సమస్యలు వస్తే ఈ ఉద్యోగులే ఆదుకుంటారని గుర్తు చేశారు. ఉపాధ్యాయ లోకం మొత్తానికి సమగ్ర శిక్షలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందుతున్నాయని ముందు అది గుర్తు ఎరగాలని సూచించారు.

# చలి పంజా



## పడిపోతున్న ఉష్ణోగ్రతలు.. ఉదయం మంచు దుప్పటి
## వ్యవసాయ కూలీలు, కార్మికుల పనులకు అడ్డంకి!

### ఉన్ని దుస్తులకు పెరిగిన గిరాకీ

ఇల్లందు/ జనవరి 5, (ప్రజాజ్యోతి) : గతంలో ఎన్నడూ లేని విదంగా చలి పంజా విసురుతుంది. దింతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చలి తీవ్రత నుంచి శరీరాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వెటర్లు, జర్కీన్ లు, ముసుగులను ధరిస్తున్నారు. చలి తీవ్రత కారణంగా ప్రధాన రహదారులు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, మార్కెట్ లు ఉదయం వేలలో బోసిపోతున్నాయి. ఉదయం 8 గంటల వరకు మంచుకురవడంతో పాటు చలి గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఆ గాలికి శరీరాన్ని కాపాడుకునేందుకు వినియోగించే ఉన్ని దుస్తులకు ప్రస్తుతం మంచి గిరాకీ ఉంది. చలి తీవ్రతకు తట్టుకోలేక కొంతమంది ద్విచక్ర వాహనదారులు రాత్రులు తమ ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు. తెల్లవారుజామున 5 గంటల నుంచే పారిశుధ్య కార్మికులు, టి స్టాల్స్, ఆకుకూరలు అమ్మేవారు, పేపర్ బాయ్స్, ఆటో కార్మికులు, టిఫిన్ సెంటర్లు, హోటల్స్ వారంతా పనుల్లో నిమగ్నమవుతుంటారు.రాత్రి సమయాల్లో భారీగా ఉష్ణోగ్రతలు పడిపోవడం వల్ల ప్రజలు మంటలు వేసుకొని చలి తీవ్రత నుంచి కొంత ఉపశమనం పొందుతున్నారు. అంతేకాకుండా చలి తీవ్రతను బట్టి జలుబు, దగ్గు, జ్వరం తదితర ఆరోగ్యపరమైన



సమస్యలు ఉత్పన్నం కావడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. వయసు పైబడిన వారు, చిన్న పిల్లలు రాబోయే చలికాలంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. గ్రామాలలోని ప్రజలు వ్యవసాయపు పనులపైనా ప్రతి నిత్యం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. ముందు జాగ్రత్త చర్యగా తగు జాగ్రత్తలు తీసుకొని తమదైనందిన కార్యక్రమాలు జరుపుకున్నట్లు అయితే ఆరోగ్యపరమైన విషయాలలో ముందు చూపుతో కుటుంబాలను కాపడుకున్న వాళ్ళమవుతామని పలువురు సూచిస్తున్నారు.


**మార్కెట్ లో ఉన్ని దుస్తులకు గిరాకీ...**

చలి తీవ్రత కారణంగా మార్కెట్ లో ఉన్ని దుస్తులకు గిరాకీ భారీగానే పెరిగింది. నిన్న మొన్నటి వరకు ఉన్ని దుస్తుల వ్యాపారం మందకొండిగా సాగినా ఇప్పుడు కొనుగోళ్లు పెరిగాయాని తెలుస్తుంది. దింతో వ్యాపారం ఊపందుకుంది. స్వెటర్లు, మంకీ క్యాపులు, జర్కీన్ లు, తలకు ధరించే ఉన్ని దుస్తుల అమ్మకాలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. వెచ్చని నేస్తాలు కొనుగోలుదారుల మనసును అత్తుకునే వెచ్చని దుస్తులు అమ్మకానికి పెట్టారు. ముఖ్యంగా చలితో పాటు వర్షానికి కూడా తట్టుకునేలా టూ ఇన్ వన్ వంటివి అందుబాటులో ఉన్నాయి. చిన్నారులను ఆకర్శించే విదంగా పలు రకాల జంతువుల బొమ్మలతో కూడిన స్వేటర్లు ఉన్నాయి. మహిళలు, వృద్ధులకు అనుకూలమైన బటన్, జిప్ బనియన్ టైప్ తదితర రకాల పలు రంగులలో అమ్మకానికి పెట్టారు. ఏది ఏమైనా చలి తీవ్రత పెరగడంతో ప్రజలు చలి మంటలు, ఉన్ని దుస్తులపై ఆసక్తి చూపుతున్నారు.

# మత్తుకు ఛిద్రం అవుతున్న యువత భవిష్యతు

## అవగాహన కల్పించిన మారని యువత

టేకులపల్లి/జనవరి 05, (ప్రజాజ్యోతి) : పల్లె ,పట్టణం,రాష్ట్రం , దేశమని తేడా లేకుండా యువత మత్తకు బానిసై వారి భవిష్యతు ను ఛిద్రం చేసుకుంటున్నారు . ప్రస్తుత పరిస్థితుల్లో యువత విద్యలో రాణించి తల్లిదండ్రుల గౌరవ మర్యాదలు నిలబెట్టి దేశప్రగతికి పాటు పడవలసిన యువత నేడు మత్తుపదార్థాలకు బానిసలై నిండు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్నారు. యువతకు తెలిసి కావాలని అంధకారంలోకి వెళ్ళిపోతున్నటువంటి పరిస్థితులలో ఎన్ని కట్టుదిట్టమైన రక్షణ వలయాలను పకడ్బందీగా ఏర్పాటుచేసినప్పటికి వాటని దాటేసి బడుగు బలహీన వర్గాల యువత, సమాజంలో స్థిరపడి ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన యువత కూడా అదే బాటలో మత్తు పదార్థాలకు బానిసవ్వడం, మన దేశ యువత ఎటుపయనిస్తుందో అనే ఒక అనుమానం వ్యక్తం అవుతుంది. భారతదేశానికి పాకిస్తాన్ వాళ్ళు ఎలాగో, మనదేశంలో డ్రగ్స్, గంజాయి మరి ఇతర మత్తు పదార్థాల ముఠాలను అరికట్టే విషయంలో ప్రభుత్వం విఫలమైందని , యువత మత్తు పదార్థాలకు బానిసాగుతున్న పరిస్థితిని చూస్తే అర్థమవుతుందని ప్రజల ఆరోపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ నియంత్రణ, పదార్థాల నియంత్రణకై ఒకపక్క ప్రణాళికతో చర్య చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ మత్తు పదార్థాలు సేవించి లోకంలో లేనటువంటివి తల్లి చెల్లి అనే తేడా లేకుండా వారు ప్రవర్తించే తీరు అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని అని ప్రజలు ఆరోపిస్తున్నారు. తల్లితండ్రులు వారి బిడ్డలపై వారు ఎన్నో ఆశలు పెట్టుకొని సంబరపడే తల్లిదండ్రులకు నేడు కంటనీరు పెడుతున్నారంటే అర్థం చేసుకోవాలి.రాజధానిలో , నగరంలో, మండలంలో, మారుమూల గ్రామాలలో గత కొంతకాలంగా గంజాయి దమ్ము బుసలు కొడుతుందని ప్రజల ఆరోపిస్తున్నారు. గంజాయి బారినపడి విద్యార్థులకు ,యువత వారి మంచి భవిష్యతును నాశనం చేసుకోవద్దని పోలీసులు పలు కౌన్సిలింగ్ ,అవగాహన సదస్సులు ఏర్పాటు చేసిన కూడా యువతలో మార్పు రాకపోవడం పట్ల మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . వీరి యొక్క కార్యకలాపాలు నిర్మానుషమైన ప్రదేశాలు స్మశాన వాటిక, దట్టమైన అడవి ప్రాంతం, మనుషులు తిరగలేని ప్రదేశాలు, చెరువుల చప్టాల వద్ద,వాగులలో ,అనేక ప్రాంతాలను ఎంచుకొని ఎటువంటి అనుమానం రాకుండా వీరి యొక్క క్రయవిక్రయాలను జరుపుకుంటూ, నూతన మత్తు పదార్థాలు అలవాటు చేసి ఆస్తులు లక్షల్లో కోట్లల్లో పెంచుకుంటున్న మత్తు పదార్థాల దందా



దారులు ఇకనైనా వీరిపై క్షేత్రస్థాయిలో ప్రత్యేకమైన నిఘా టీం ఏర్పాటు చేసి మత్తు పదార్థాల నియంత్రించి యువతను సన్మార్గంలో యువతను నడిచే విధంగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు.

టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ మాట్లాడుతూ:- గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవుతూ గంజాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులకు పిలుపునిచ్చారు. మీకు తెలుసు కానీ ,మీరు విన్నా గానీ అమ్మకాలు జరిగిన కొనుగోలు జరిగినట్లు గాని తెలిస్తే సంబంధిత పోలీస్ శాఖ అధికారులకు తెలియపరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని గంజాయి నిర్మూలనకు మీ వంతు సాయం చేయండి అని ఎస్సై తెలిపారు. గంజాయి సంబంధించిన విషయాలను తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని బయటకు తెలపమని తెలిపారు.

# రౌడీ షీటర్ పేరల్లి ప్రవీణ్ అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

## ఇన్స్పెక్టర్ బాలకృష్ణ

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రంతులకు గురి చేస్తున్న రౌడీ షీటర్ పేరల్లి ప్రవీణ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.



2024 డిసెంబర్ 14 న నగరంలోని ఇందిరానగర్ ప్రాంతంలో రోడ్డు ను అక్రమంగా అక్రమించి వేసిన రేకుల షెడ్ ను విధినిర్వహణలో భాగంగా జేసీబీ తో తొలగించి వెళ్తున్న మున్సిపల్ సిబ్బంది పై ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అడ్డుకొని దౌర్జన్యంగా దాడులు చేసి ఐరాన్ రాడ్ తో జేసీబీ అద్దాలను పేరల్లి ప్రవీణ్ అతని సోదరుడు రవికుమార్ ధ్వంసం చేసిన ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. అప్పటి నుండి పరారీలో వున్న నిందితుడు భూకబ్జాలు చేస్తూ...బెదిరింపులు పాల్పడుతూ... డబ్బులు డిమాండ్ వంటి వరుస నేరాలు చేస్తున్న నేపథ్యంలో సెక్షన్ 111 %దీబీూ% చట్టం కింద కేసు నమోదు చేసి శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు. గతంలో ఓ హత్య కేసుతో పాటు దోపిడీ, దౌర్జన్యలు, హత్యాయత్నం వంటి మూడు కేసుల్లో నేరాలు రుజువు కావడంతో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ.... సత్ప్రవర్తనతో జైలు నుండి విడుదలై తిరిగి నేర ప్రవృత్తి కొనసాగిస్తున్నాడని తెలిపారు. గతంలో ఇతనిపై ఖమ్మం , నల్గొండ జిల్లాలో నమోదు అయిన సుమారు 30 కేసుల్లో 21 కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై తిరుగుతున్న పేరెల్లి ప్రవీణ్ కుమార్ ఏదైనా భూ వివాదం వుంటే తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా అక్రమించడం, బాధితులపై దౌర్జన్యం చేయడం, అడ్డుకున్న వారిని చంపుతానని బెదిరించడం నైజంగా మారిందని తెలిపారు. ఎవరైనా సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వరుస నేరాలకు పాల్పడినట్లయితే వారిపైన ఆర్గనైజ్డ్ క్రైమ్ క్రింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది.

### పాలవీర కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మట్టా

సత్తుపల్లి జనవరి5 ప్రజా జ్యోతి. వేంసూర్ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన,పాలవీర



వెంకమ్మ ఇటీవల మృతి చెందినారు. ఆదివారం ఆమె దిశదిన కర్మ కావడంతో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి స్వగృహానికి వెళ్లి,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు,సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

# అంబరాన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు

**కార్పొరేషన్ ఏర్పాటుపై వెల్లువెత్తిన ఆనందం**
**బాణాసంచా కాల్చి చిందేసిన నాయకులు కార్యకర్తలు**
**అభివృద్ధి కాముకుడు కూనంనేని**
**కార్పొరేషన్ ఏర్పాటుతో అవదులులేని అభివృద్ధి సాధిస్తాం**
**కార్పొరేషన్ కల సాకారం చేసుకున్న నేత 'కూనంనేని'**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

కొత్తగూడెం/ జనవరి 5 ( ప్రజాజ్యోతి) : కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామాలను కలుపుతూ రాష్ట్ర ప్రభుతం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం కార్పొరేషనుగా మార్పు చెందుతుండటంతో నగరాలకు ధీటుగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది అవకాశాలు మెరుగుపడే అవకాశాలు ఏర్పడనున్నాయి. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేషన్ ప్రకటన వెలువడటంతో సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరిపారు. బాణ సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు, స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు ఎమ్మెల్యే కూనంనేని కల అని, కార్పొరేషన్ ఏర్పాటుపై దృష్టి సారించిన కూనంనేని ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలతో జరిపిన చర్చలు, సంప్రదింపులు ఫలితాన్నిచ్చాయని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటై వల్ల జంటపట్టణాలు, సుజాతనగర్ మైదాన ప్రాంత గ్రామాలతోపాటు పరిసర పాతాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, పొలమూరి శ్రీను, దుర్గ, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రామమూర్తి, యాకుబ్, బండి రమేష్, ఖయూమ్, లక్ష్మి, అజయ్, యాంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# వాసవి నూతన కార్యవర్గాన్ని అభినందించిన గంగిశెట్టి

సత్తుపల్లి జనవరి5 ప్రజా జ్యోతి. వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ 2025 అధ్యక్షులుగా సరాబు శివనాథ ప్రభు, కార్యదర్శిగా గోళ్ళ ప్రసాద్, కోశాధికారిగా రవికుమార్ లను ఏకగ్రీవంగా



ఎన్నిక చేశారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ గంగిశెట్టి జగదీష్ కుమార్ వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పోలిశెట్టి శివకుమార్, వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్,ఏపూరి పురుషోత్తమరావు,గుండు శ్రీనివాసరావు,అత్తులూరి పురుషోత్తమరావు, పసుమర్తి గోపాల్ రావు, వనమా నరేష్ తదితరులు పాల్గొని అభినందించారు.

# భారతీయ రైల్వేలు కొత్త ప్రాంతీయ వృద్ధి కేంద్రాలను ప్రోత్సహిస్తున్నాయి

# వికసిత్ భారత్

కోసం





## ఉత్తర రైల్వే యొక్క కొత్త జమ్మూ రైల్వే డివిజన్
## &
## సికింద్రాబాద్ మరియు హైదరాబాద్ జంట నగరాల్లో చర్లపల్లి న్యూ టెర్మినల్ స్టేషన్

యొక్క ప్రారంభోత్సవం

మరియు

## ఒడిశాలోని రాయగడ రైల్ డివిజన్ భవనం

శంకుస్థాపన

# నరేంద్ర మోడీ

ప్రధాన మంత్రి
(వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా)
ద్వారా

**జనవరి 6, 2025 | సమయం ఉ॥ 11:00 గం॥లకు**

## ముఖ్యాంశాలు

### జమ్మూ రైల్వే డివిజన్

- భారతదేశంలోని ప్రధాన నగరాలు మరియు పట్టణాలను జమ్మూ & కాశ్మీర్ ప్రాంతానికి లింక్ చేస్తుంది, ప్రజల దీర్ఘకాల డిమాండ్‌ను నెరవేరుస్తుంది.
- ఈ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకం మరియు ఆర్థిక అవకాశాలను ప్రోత్సహించడం ద్వారా గేమ్-ఛేంజర్‌గా పనిచేస్తుంది.
- జమ్మూ & కాశ్మీర్ ప్రాంతాలను సజావుగా కలుపుతుంది. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా మరియు లేహ్ & లడఖ్ భారతదేశం అంతటా ప్రధాన గమ్యస్థానాలకు ఐక్యత మరియు అభివృద్ధిని బలోపేతం చేస్తాయి.

### రాయగడ డివిజనల్ కార్యాలయ భవనం

- డివిజనల్ కంట్రోల్ ఆఫీస్, పర్యావరణ అనుకూల సిబ్బంది నివాసాలు మరియు ఆధునిక సౌకర్యాలు, కోరాపుట్, రాయగడ మరియు కలహండిలలో రైల్వే కార్యకలాపాలను మెరుగుపరుస్తాయి.
- రైల్వే నిర్వహణను క్రమబద్ధీకరిస్తుంది మరియు ఒడిశా అంతటా కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచుతుంది.
- వికసిత్ భారత్ కోసం దక్షిణ ఒడిశాలోని గిరిజన బెల్ట్‌లో కనెక్టివిటీని బలోపేతం చేయడం, అభివృద్ధిని వేగవంతం చేయడం మరియు ఆర్థిక పురోగతిని ప్రోత్సహిస్తుంది.

### తెలంగాణలో చర్లపల్లి కొత్త రైల్వే టెర్మినల్

- జంట నగరాల్లోని చర్లపల్లిలో అగ్రశ్రేణి సౌకర్యాలను అందించే ప్రపంచ స్థాయి, పర్యావరణ అనుకూల టెర్మినల్.
- సికింద్రాబాద్, హైదరాబాద్ మరియు కాచిగూడలో ఇప్పటికే ఉన్న టెర్మినల్స్‌పై ఒత్తిడిని తగ్గిస్తుంది.
- కొత్త రైళ్ల నిర్వహణను సులభతరం చేస్తుంది మరియు తెలంగాణ మరియు సమీప ప్రాంతాల ప్రజలకు కనెక్టివిటీని పెంచుతుంది.

### వీరి సమక్షంలో

**జిష్ణు దేవ్ వర్మ**
గవర్నర్, తెలంగాణ

**ఎ. రేవంత్ రెడ్డి**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**అశ్విని వైష్ణవ్**
కేంద్ర రైల్వే, సమాచార & ప్రసార మరియు ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర మంత్రి
బొగ్గు మరియు గనులు

**వి.సోమన్న**
కేంద్ర రైల్వేలు మరియు జలశక్తి శాఖ సహాయ మంత్రి

**బండి సంజయ్ కుమార్**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి

**రవనీత్ సింగ్**
కేంద్ర రైల్వేలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి

**దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ మంత్రి, పరిశ్రమలు &వాణిజ్యం మరియు శాసన వ్యవహారాలు మరియు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, తెలంగాణ ప్రభుత్వం

**విజయ లక్ష్మి ఆర్. గద్వాల్**
మేయర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

**ఈటల రాజేందర్**
పార్లమెంటు సభ్యులు

ప్రత్యక్ష కార్యక్రమాన్ని చూడండి DD NEWS


Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967